కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు ప్రాధాన్యం




TELTEL/2021/81079


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శుక్రవారం జూలై 5,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూలై 5,2024 పేజీలు :8 వెల :రూ



సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీల సమక్షంలో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్సీలు దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, యెగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్. చిత్రంలో వేంనరేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సురేందర్‌రెడ్డి

# భారాసకు భారీ షాక్

### కారు దిగి హస్తాన్ని అందుకున్న ఆరుగురు ఎమ్మెల్సీలు

### అర్ధరాత్రి దాటాక సీఎం రేవంత్ సమక్షంలో చేరిన భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

భారాసకు భారీ దెబ్బ తగిలింది. గురువారం అర్ధరాత్రి ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి కాంగ్రెస్‌లో చేరడం సంచలనం రేపింది. ఎక్కడా హడావుడి లేకుండా, ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా ఈ ప్రక్రియ అంతా గుంభనంగా సాగిపోయింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీల సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. భారాస ఎమ్మెల్సీలు భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్ పార్టీ మారారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఒక హొటల్‌లో సమావేశమైన వారు రాత్రి 11.30 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి దిల్లీ పర్యటన ముగించుకుని నివాసానికి చేరుకోగానే వారు పార్టీలో చేరారు. అక్కడ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మిగతా 2 పేజీలో

# 25 లక్షల ఇళ్లు ఇవ్వండి

### బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి

### హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

### 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి అప్పగించాలి

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



'అక్షర విజేత తెలంగాణ స్టేట్

సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను ఆ సంస్థకే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనులు కీలకమైనందున అన్నింటినీ సింగరేణికే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి గురువారం మధ్యాహ్నం ఇక్కడి లోక కల్యాణ్ మార్గ్‌లో సీఎం ప్రధానమంత్రి మోదీతో సుమారు గంటపాటు భేటీ అయ్యారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సమస్యల పరిష్కారంపై ప్రధానితో సీఎం చర్చించారు. అంతక్రితం హొంమంత్రి అమితిషాను మిగతా 2 పేజీలో




# వీరులారా.. వందనం

### సొంతగడ్డపై టీమ్ ఇండియాకు అపూర్వ స్వాగతం

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

ఎటు చూసినా జనమే.. అందరి కళ్లలో అభిమానమే. రోడ్లు కిక్కిరిసిపోయాయి..కేరింతలు, చప్పట్లతో పరిసరాలు దద్దరిల్లిపోయాయి. పూల వర్షం కురిసింది. నినాదాలు మిన్నంటాయి. ఇదీ టీ20 ప్రపంచకప్ గెలిచి గురువారం స్వదేశానికి వచ్చిన భారత క్రికెట్ జట్టుకు లభించిన అఖండ స్వాగతం. తమ హీరోలకు బ్రహ్మరథం పట్టిన ఫ్యాన్స్.. ప్రపంచకప్‌ను చూసి మురిసిపోయారు. బార్బడోస్ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం దిల్లీలో దిగిన టీమ్‌ఇండియా.. తర్వాత ప్రధాని మోదీని కలిసింది. ఆపై ముంబయికి వెళ్లి మెరైన్ డ్రైవ్‌లో విజయయాత్రలో పాల్గొంది. వాంఖడే స్టేడియంలో నిర్వహించిన వేడుకలో మైదానం చుట్టూ తిరుగుతూ తమను చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపింది.ఇదీ టీ20 ప్రపంచకప్ గెలిచి గురువారం స్వదేశానికి వచ్చిన భారత క్రికెట్ జట్టుకు లభించిన అఖండ స్వాగతం. తమ హీరోలకు బ్రహ్మరథం పట్టిన ఫ్యాన్స్.. ప్రపంచకప్‌ను చూసి మురిసిపోయారు. బార్బడోస్ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం దిల్లీలో దిగిన టీమ్‌ఇండియా.. తర్వాత ప్రధాని మోదీని కలిసింది. ఆపై ముంబయికి వెళ్లి మెరైన్ డ్రైవ్‌లో విజయయాత్రలో పాల్గొంది. వాంఖడే స్టేడియంలో నిర్వహించిన వేడుకలో మైదానం చుట్టూ తిరుగుతూ తమను చూసేందుకు భారీగా తరలి మిగతా 2 పేజీలో

# ట్యాపింగ్ కేసులో... మరో మలుపు!



### ఇప్పట్లో రాలేనన్న ప్రభాకర్‌రావు

### బ్లూకార్నర్ నోటీసు జారీ అనుమానమే

### ఆయన పాస్‌పోర్టు జప్తులోనూ సవాళ్లెన్నో

### కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు ప్రాధాన్యం

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు తిరిగింది. విదేశాల్లో ఉన్న ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు ఇప్పట్లో తాను హైదరాబాద్ తిరిగి రాలేనని దర్యాప్తు అధికారులకు సమాచారం ఇవ్వడమే ఇందుకు కారణం. ఇప్పటివరకు అరెస్టయిన నలుగురు అధికారుల వాంగ్మూలం, స్వాధీనం చేసుకున్న ధ్వంసమైన కొన్ని ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తప్ప ఈ కేసులో చెప్పుకోదగిన పురోగతి కనిపించడంలేదు. ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు, మరో నిందితుడు శ్రవణ్‌రావు విదేశాల్లో ఉండటమే ఇందుకు కారణం.

## సాంకేతిక కారణాలతోనే జాప్యం

తామే అనుమతి ఇచ్చుకొని, తామే ట్యాపింగ్ చేయడం ఎక్కడా ఉండదు. ఫోన్ ట్యాపింగ్ కోసమే అప్పటి ప్రభుత్వం ప్రభాకర్‌రావుకు ఆ అధికారాన్ని కట్టబెట్టింది. అత్యవసర పరిస్థితుల్లో అనుమతి ఇవ్వొచ్చంటూ ముక్తాయింపు ఇచ్చినా అదే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభాకర్‌రావు మొతా చెలరేగింది. సంచలనం సృష్టించిన ఈ కేసు దర్యాప్తు... ప్రభాకర్‌రావు స్వదేశానికి తిరిగొస్తేనే ముందుకు సాగుతుంది. కేసు నమోదవడానికి ముందే ఆయన వైద్యం కోసం అమెరికా వెళ్లిపోయారు. అయితే... తాను పారిపోలేదని, జూన్ 26నాటికి తిరిగొచ్చి, దర్యాప్తునకు సహకరిస్తానని న్యాయస్థానంలో మెమో దాఖలు చేయించారు. గడువులోగా రాకపోగా చికిత్స కోసం మరికొన్ని రోజులు విదేశాల్లోనే ఉండాల్సి మిగతా 2 పేజీలో

# కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు ప్రాధాన్యం

**రాజకీయాలు ఎన్నికల వరకే**
**అందుకే ప్రధాని మోదీ, అమిత్‌షాలను కలిసి వినతిపత్రాలు ఇచ్చాం**
**నాడు కేంద్రంతో కేసీఆర్ ఘర్షణ వైఖరితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది**
**మా పాలనకు మార్క్‌గా మూసీ నది అభివృద్ధి**
**ఢిల్లీ ఇష్టాగోష్ఠిలో రేవంత్‌రెడ్డి**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయితెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలను కోరినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంబంధాలు కొనసాగించాలన్న ఆలోచనతో ప్రధానమంత్రిని, కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చామన్నారు. వారివైపు నుంచి కూడా సానుకూల స్పందన కన్పించిందని తెలిపారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాలను కలిసిన తర్వాత ఆయన గురువారం ఇక్కడి తన అధికార నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఫలానా తేదీన చేపడతామని తాను ఎప్పుడూ చెప్పలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకం గురించి ఏఐసీసీ అధ్యక్షుడికి చెప్పామని, ఈ రెండు విషయాలు ఆయన పరిశీలనలో ఉన్నాయని మాత్రమే ఇదివరకు తాను అన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బంతి ఏఐసీసీ అధ్యక్షుడి కోర్టులో ఉందన్నారు. తర్వాత ఆయన విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

**గ్రూప్ 1 పోస్టుల భర్తీని అడ్డుకోవడానికి కొందరి ఎత్తులు**

"గ్రూప్ 1 పరీక్షల్లో అభ్యర్థుల నిష్పత్తిని 1:100కి మార్చే ప్రశ్నే ఉత్పన్నం కాదు. 2022లో అప్పటి ప్రభుత్వం 1:50 అని ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ప్రకారం పరీక్షలు నిర్వహించారు. పేపర్లు లీక్ కావడంతో ఆ పరీక్షలు రద్దయ్యాయి. ఆ తర్వాత ఏర్పడిన ఖాళీలను జతచేసి 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించాం. పరీక్షలు పూర్తయిన తర్వాత అభ్యర్థుల నిష్పత్తిని 1:100 చేస్తూ ఉత్తర్వులిస్తే కోర్టు అయిదు నిమిషాల్లో వాటిని కొట్టేస్తుంది. మేం గ్రూప్ 1 పోస్టులను భర్తీ చేయకుండా అడ్డుకోవడానికే కొందరు ఈ ఎత్తులు వేస్తున్నారు. అన్ని ఉద్యోగ పరీక్షలను యూపీఎస్సీ తరహాలో నిర్వహించడానికి నిపుణుల చేత అధ్యయనం చేయిస్తున్నాం. ఒక పరీక్షకు మరోటి అడ్డురాకుండా క్యాలెండర్ తయారు చేస్తున్నాం. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రాకు వదిలిపెట్టిందే కేసీఆర్. ఇప్పుడు అవి కలపాలని డిమాండ్ చేయడం ఆయన చేతకానితనానికి నిదర్శనం. కేసీఆర్ తెలంగాణ సీఎం అయిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏపీలో విలీనం చేసింది. కె.కేశవరావు సేవలను రాష్ట్రంలో ఉపయోగించుకుంటాం. ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమిస్తాం.

**36 నెలల్లో మూసీ నది అభివృద్ధి**

రాష్ట్రంలో మా ప్రభుత్వ పాలనకు మార్క్‌గా మూసీ నదిని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. గండిపేట నుంచి రింగ్ రోడ్ వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవున దీని అభివృద్ధి ఉంటుంది. దీని నీటి అవసరాలు తీర్చడానికి గోదావరి, కృష్ణా నుంచి గండిపేటకు 15 టీఎంసీలు తరలించేలా పెద్ద లైన్ వేస్తాం. త్వరలో టెండర్లు పిలుస్తాం. ఇప్పటికే లండన్ థేమ్స్ నదిని చూశాం. ఆగస్టులో జపాన్, కొరియాకు వెళ్తున్నాం. నదికి రెండువైపుల ఉన్న ఆక్రమణలను తొలగించి భూమిని అందుబాటులోకి తెస్తాం. ప్రస్తుతం అక్కడ 10,500 నిర్మాణాలున్నాయి. వాటిని ఖాళీ చేయించాలి. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం. లేదంటే సమీపంలో భూసమీకరణ చేసి భూమి ఇస్తాం. అదీ కాదంటే టీడీఆర్ బాండ్లు జారీ చేస్తాం. ఇవేవీ కాదంటే పరిహారం అందిస్తాం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎవ్వరికీ కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లు 35 వేల వరకు ఉన్నాయి. ఇక్కడ పదివేల మంది అంగీకరిస్తే ఆ ఇళ్లు కేటాయించేస్తాం. ఈ మార్గంలో పైన మెట్రో రైలు వెళ్లేలా డిజైన్ చేస్తున్నాం. ఇందుకోసం రెండు అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థలను ఎంపిక చేశాం. మొత్తం 36 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది మా ఉద్దేశం. మొత్తం మూడు, నాలుగు క్లస్టర్లుగా దీన్ని అభివృద్ధి చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బడ్జెట్ సమావేశాల తర్వాతే దానిపై ఆలోచిస్తాం.పస్తుతం హైదరాబాద్‌లో ఎవ్వరికీ కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లు 35 వేల వరకు ఉన్నాయి. ఇక్కడ పదివేల మంది అంగీకరిస్తే ఆ ఇళ్లు కేటాయించేస్తాం. ఈ మార్గంలో పైన మెట్రో రైలు వెళ్లేలా డిజైన్ చేస్తున్నాం. ఇందుకోసం రెండు అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థలను ఎంపిక చేశాం. మొత్తం 36 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది మా ఉద్దేశం. మొత్తం మూడు, నాలుగు క్లస్టర్లుగా దీన్ని అభివృద్ధి చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బడ్జెట్ సమావేశాల తర్వాతే దానిపై ఆలోచిస్తాం.ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది మా ఉద్దేశం. మొత్తం మూడు, నాలుగు క్లస్టర్లుగా దీన్ని అభివృద్ధి చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బడ్జెట్ సమావేశాల తర్వాతే దానిపై ఆలోచిస్తాం.

**నాడు కేంద్ర పథకాలను పక్కన పెట్టిన కేసీఆర్**

గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి అనుసరించడంవల్ల రాష్ట్రానికి విపరీతమైన నష్టం జరిగింది. కేంద్ర ప్రాయోజిత పథకాలను వాడుకోకపోవడంవల్ల తెలంగాణకు నిధులే అక్కర్లేదని కేంద్రం సున్నా చేసింది. కేసీఆర్ తన మొదటి టర్మ్‌లో కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించినా రాష్ట్రానికి నిధులేమీ తేలేదు. ఆయన చేపట్టిన కాళేశ్వరం, మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయ తప్ప ప్రజలకు మరేమీ గుర్తుకురాకూడదన్న ఉద్దేశంతో కేంద్ర పథకాలను పక్కనపెట్టారు. ప్రతిష్ఠ పెంచుకోవడానికి చేసిన ఆ మూడు పథకాలే కేసీఆర్‌ను దెబ్బతీశాయి. ఫోన్ ట్యాపింగ్ వల్ల ప్రయోజనం ఉంటుందని నేను అనుకోవడంలేదు. కేసీఆర్ అన్ని ఫోన్లు ట్యాప్ చేసి చివరకు ఏం చేయగలిగారు! అలాంటి తప్పుడు పనులు చివరకు వాళ్లనే మింగేస్తాయి.

**లోక్‌సభ ఎన్నికల్లో..**

లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల్లో మంచి బలం ఉన్న నాయకులంతా ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. దానివల్ల కొత్తవారిని ఎంచుకోవాల్సి వచ్చింది. అదే భాజపాలో ఎంపీలుగా ఉన్న బండి సంజయ్, ధర్మపురి అర్వింద్‌తోపాటు, ఈటల రాజేందర్ ఎమ్మెల్యేలుగా ఓడిపోయి ఎంపీగా పోటీచేశారు. వారికి అప్పటికే ప్రజల్లో గుర్తింపు ఉండటంవల్ల ఎంపీ ఎన్నికల్లో సానుకూలంగా మారింది. ఒకవేళ వారంతా ఎమ్మెల్యేలుగా గెలిచి ఉంటే భాజపాకు ఎంపీ అభ్యర్థులు దొరకడం కష్టమయ్యేది. ఈ ఎన్నికల్లో వ్యక్తిగత పోటీ కనిపించింది. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌ను 13వేలతో గెలిపించిన ఓటర్లు ఎంపీ ఎన్నికల్లో భాజపాకు 18వేల మెజార్టీ ఇచ్చారు. దాన్నిబట్టి ఎంత క్రాస్ ఓటింగ్ జరిగిందో ఊహించుకోవచ్చు.

**ఈవీఎంలను తారుమారు చేయొచ్చేమో!**

ఈవీఎంలను తారుమారు చేయడానికి అవకాశం ఉందనిపిస్తోంది. అయితే వాటిని ఎక్కడో కూర్చొని రిమోట్ ద్వారా మార్చవచ్చా అన్నదానిపై స్పష్టత లేదు. ప్రతి ఎన్నికకు 15% ఈవీఎంలను అధికంగా పంపుతారు. వాటితో కూడా ఏదైనా చేయొచ్చేమో! ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ దగ్గర కలెక్ట్ చేసుకొని ఎన్నిక పూర్తయిన తర్వాత మళ్లీ అదే సెంటర్‌లో ఒక రోజంతా పెడతారు. ఆ తర్వాత స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తారుఅవకతవకలు చేయడానికి అవకాశం ఉందనిపిస్తోంది.ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ దగ్గర కలెక్ట్ చేసుకొని ఎన్నిక పూర్తయిన తర్వాత మళ్లీ అదే సెంటర్‌లో ఒక రోజంతా పెడతారు. ఆ తర్వాత స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద వాటిని ఉంచినప్పుడు పెద్దగా బందోబస్తు ఉండదు కాబట్టి అక్కడ అవకతవకలు చేయడానికి అవకాశం ఉందనిపిస్తోంది.

**కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం...**

త్వరలో ఆరోగ్యశ్రీకి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా చేసి కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం. రాష్ట్రంలో వరి పండించే రైతులకు రూ.500 ప్రోత్సాహకం ఇస్తాం. సన్న వడ్లు పండించేలా వారిని ప్రోత్సహిస్తాం. వాటినే మిల్లింగ్ చేయించి రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం ఇస్తాం. ఆ బియ్యాన్ని వినియోగదారులే తింటారు కాబట్టి బయట అమ్ముకొనే పరిస్థితి ఉండదు. దానివల్ల రీసైక్లింగ్ ఆగిపోతుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**భారాసకు చరిత్ర ఉంది.. భవిష్యత్తు లేదు**

ప్రస్తుతం లోక్‌సభలో భారాసకు ఒక్క సీటుకూడా లేదని, ఆ పార్టీ పుట్టిన 25 ఏళ్లలో ఇంత దీనావస్థ ఎప్పుడూ కనిపించలేదని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజలే కాకుండా కేసీఆర్‌కూడా భారాస కోసం టార్చ్‌లైట్ వేసుకొని వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడు భారాస అన్నది గత చరిత్ర అన్నారు. ఆ పార్టీకి చరిత్ర ఉంది కానీ భవిష్యత్తు లేదన్నారు. సమావేశంలో ఎంపీలు బలరాంనాయక్, అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ పదవుల కోసం కొత్తగా గవర్నర్‌కు ప్రతిపాదనలు**

ఎమ్మెల్సీ పదవులకు గత భారాస ప్రభుత్వం, అలాగే మేం వచ్చిన తర్వాత చేసిన సిఫార్సులన్నింటినీ రద్దు చేసి కొత్తగా గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపుతాం. దానివల్ల సమస్యలన్నీ పరిష్కారమవుతాయి.

**ఇప్పుడు రైతులు సన్న వడ్లు పండిస్తారు**

గతంలో కేసీఆర్ దొడ్డు, సన్న వడ్లకు ఒకే రేటు ఇస్తామని చెప్పడంవల్లే రైతులు సన్న వడ్లు వేయలేదు. ఇప్పుడు మేం రూ.500 ప్రోత్సాహకం ఇవ్వడం వల్ల రైతులు సన్న వడ్లు పండిస్తారు.

# 25 లక్షల ఇళ్లు ఇవ్వండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



**ప్రధానికి సీఎం వినతులు ఇలా...**

2010లో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్‌కు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసింది. 2014 తర్వాత అది ముందుకు సాగలేదు. ఇప్పుడు దాన్ని పునరుద్ధరించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో తగినంత భూమి అందుబాటులో ఉన్నందున అక్కడ ఐఐఎం ఏర్పాటుచేయాలి. అక్కడ కాకుండా మరెక్కడైనా ఏర్పాటు చేస్తామన్నా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్రానికి కొత్తగా 24 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలి.రాష్ట్ర పునర్విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. కోచ్ తయారీ కేంద్రానికి బదులు ఇక్కడ పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం దాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం భావ్యంకాదు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రూ.1,800 కోట్లు మంజూరు చేయండి.హైదరాబాద్‌లో సెమీ కండక్టర్ ఫ్యాబ్స్‌ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి చూపుతున్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌లో తెలంగాణను చేర్చాలి.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తలపెట్టిన 3 కోట్ల గృహాల్లో తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలి. పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా ఇళ్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాజధాని హైదరాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్-నాగ్‌పూర్ రహదారి (ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి వీలుగా మార్గంలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. అలాగే హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలోని 2,450 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. ప్రత్యామ్నాయంగా రావిరాల ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఇమరాత్‌కి లీజుకు ఇచ్చిన 2,462 ఎకరాలను పూర్తిగా కేంద్రానికి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సాధ్యాసాధ్యాల నివేదికలు సమర్పించాయి. అందువల్ల వెంటనే ఉక్కు కర్మాగార ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలి.భారత్‌మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు)లో జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఆ రహదారి భూ సేకరణ వ్యయంలో 50 శాతం ఖర్చును ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉంది. అందువల్ల ఈ రహదారులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలి. హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయోగంగా ఉండే ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) జాతీయ రహదారిగా గుర్తించి, వెంటనే భారత్‌మాల పరియోజనలో దాని నిర్మాణం చేపట్టాలి.

తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి. జగిత్యాల-పెద్దపల్లి-కాటారం, డిండి-దేవరకొండ-మల్లెపల్లి-నల్గొండ, భువనగిరి-చిట్యాల, చౌటుప్పల్-ఆమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి, మరికల్-నారాయణపేట-రామసముద్ర, వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం, మన్నెగూడ-వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్, కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్-గద్వాల-రాయచూర్, కొత్తపల్లి-హుస్నాబాద్-జనగామ-హైదరాబాద్, సారపాక-ఏటూరునాగారం, దుద్దెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట-రాయగిరి క్రాస్ రోడ్, జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలి.

# ట్యాపింగ్ కేసులో... మరో మలుపు!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**సాంకేతిక కారణాలతోనే జాప్యం**

తామే అనుమతి ఇచ్చుకొని, తామే ట్యాపింగ్ చేయడం ఎక్కడా ఉండదు. ఫోన్ ట్యాపింగ్ కోసమే అప్పటి ప్రభుత్వం ప్రభాకర్‌రావుకు ఆ అధికారాన్ని కట్టబెట్టింది. అత్యవసర పరిస్థితుల్లో అనుమతి ఇవ్వొచ్చంటూ ముక్తాయింపు ఇచ్చినా అదే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభాకర్‌రావు ముఠా చెలరేగింది. సంచలనం సృష్టించిన ఈ కేసు దర్యాప్తు... ప్రభాకర్‌రావు స్వదేశానికి తిరిగొస్తేనే ముందుకు సాగుతుంది. కేసు నమోదవడానికి ముందే ఆయన వైద్యం కోసం అమెరికా వెళ్లిపోయారు. అయితే... తాను పారిపోలేదని, జూన్ 26నాటికి తిరిగొచ్చి, దర్యాప్తునకు సహకరిస్తానని న్యాయస్థానంలో మెమో దాఖలు చేయించారు. గడువులోగా రాకపోగా చికిత్స కోసం మరికొన్ని రోజులు విదేశాల్లోనే ఉండాల్సి వస్తోందని రెండు రోజుల క్రితం మెయిల్ ద్వారా అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇలాంటి పరిస్థితిని ముందే ఊహించిన అధికారులు... ఆయనపై బ్లూకార్నర్ నోటీసు జారీ చేయించేందుకు ప్రయత్నించారు. విదేశాల్లో ఉన్న నిందితుల ఆచూకీని ఇంటర్‌పోల్ ద్వారా కనుక్కునేందుకు బ్లూకార్నర్ నోటీసు ఇస్తుంటారు. ఈ మేరకు ఇంటర్‌పోల్ విభాగానికి లేఖ రాయాలని సీఐడీ ద్వారా స్థానిక పోలీసులు సీబీఐని కోరారు. ఆ విన్నపం ఇంకా సీబీఐ వద్దే పెండింగ్‌లో ఉంది. ఇది ఇంటర్‌పోల్‌కు వెళ్లడానికి చాలా సమయం పడుతుంది. ఎందుకంటే కేసు నమోదవకముందే ప్రభాకర్‌రావు విదేశాలకు వెళ్లారు. అంతకుముందు కూడా చికిత్స కోసమే పలుమార్లు వెళ్లివచ్చారు. ఈ కారణంగానే ఆయన పరారీలో ఉన్నట్లు నిర్ధారించడం అంత సులభం కాదు. అలాంటప్పుడు ఇంటర్‌పోల్ లాంటి సంస్థ బ్లూకార్నర్ నోటీసు జారీ చేయడం అనుమానమే. అలాంటప్పుడు ఇంటర్‌పోల్ లాంటి సంస్థ బ్లూకార్నర్ నోటీసు జారీ చేయడం అనుమానమే.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జులై 5,2024

SUBSCRIBE ENABLE NOTIFICATION

## సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం



అక్షర విజేత :జడ్చర్ల:
మిడ్జిల్ మండలం పిహెచ్సి సబ్ సెంటర్ వసుపుల గ్రామంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థు ల కొరకు వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.120 మంది విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్త లు వివరించి అనారోగ్య లక్షణాలు గుర్తించి మందులు ఇవ్వడం జరిగినది. శిబిరం లో ఎం ఎల్ హెచ్ పి ఎస్  డాక్టర్ సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, పారిజాత, ఆశ లక్ష్మమ్మ, వార్డెన్ బాబు రావు  పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పార్టీ మారితే అంటించుకుంట.. కె టి దొడ్డి మండల కేంద్రము లో పెట్రోల్ పోసుకున వ్యక్తి.....



అక్షర విజేత కేటి దొడ్డి మండలం
గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ అభిమానులు కార్యక్తలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన చేపడుతున్నారు.ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవొద్దంటూ ఆందోళన చేపట్టారు. సరితా తిరుపతయ్యకు ఆ పార్టీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని రోడ్డుపై సరితాతిరుపతయ్య అభిమాని కృష్ణ (32) పెట్రోల్ పోసుకొని కాంగ్రెస్ పార్టీ లోకి రాకూడదు అని హెచ్చరించారు....ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, గుంతబాయ్ శ్రీను, చింతలకుంట గోవర్ధన్,శేషాద్రి, మునెప్ప నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకలు మరియు గ్రామ నాయకులు సరితమ్మా అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.....

## గద్వాల ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొవద్దని సెల్ టవర్ ఎక్కిన యువకుడు....





అక్షర విజేత గద్వాల్ బ్యూరో
నిరసనకు దిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...
గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరికపై నిరసనగా గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,శ్రేయోభిలాషిలు సరితమ్మ అభిమనులు నిరసన వ్యక్తం చేశారు... కాంగ్రెస్ పార్టీ లో ఎమ్మెల్యేను చేర్పించుకొవద్దాని టవర్ ఎక్కిన అభిమని టవర్ దగ్గరనే పార్టీ నాయకులు నిరసన చేస్తూ, మంత్రి జూపల్లి కృష్ణారావు లేదా ప్రభుత్వ పెద్దలు స్పందించే వరకు టవర్ దిగనన్ని యువకుడు ప్రసాద్ టవర్ పై నుంచి డిమాండ్ చేశారు...

## పేదప్రజల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వంగవీటి మోహనరంగా కొండపల్లిలో ఘనంగా రంగా 77వ జయంతి.

అక్షర విజేత మైలవరం ప్రతినిధి
ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి, పేదప్రజల. సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత  వంగవీటి మోహనరంగా అని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ దివంగత రంగా ఆశయాలను సాధిస్తామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు స్పష్టం చేశారు.కొండపల్లి మున్సిపాలిటీలో దివంగత  వంగవీటి మోహనరంగా 77వ జయంతిని, గురువారం ఘనంగా జరుపుకున్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ తో పాటు, వంగవీటి రంగా తనయులు, టీడీపీ నాయకులు వంగవీటి రాధాకృష్ణ బి కాలనీ లోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగత నేత రాజీవ్ గాంధీ విగ్రహానికి, ప్రముఖ నాయకులు, మహామేధావి కె.ఎల్ రావు,విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముందుగా కొండపల్లి బి కాలనీ బస్టాప్ నుంచి రైల్వే స్టేషను వరకు రంగా అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు.జోహార్ వంగవీటి మోహన్ రంగా  అంటూ ప్రజలు నినదించారు. అనంతరం కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్లో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేకులను కట్ చేశారు. రైల్వేస్టేషన్ సెంటర్లో రంగా విగ్రహానికి, మాజీ ప్రధాని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ.. తెలుగు వారందరి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నత వంగవీటి మోహన్రంగా అని అన్నారు. పేదల పక్షాన నిలబడి ఆయన అనుసరించిన విధానాలే ఆయన్ని అందరి మనిషి గా తీర్చిదిద్దాయన్నారు. తాము కూడా ఆయన బాటలోనే పయనిస్తూ పేదలకు సేవలను అందిస్తామన్నారు. వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో అందరం ఐకమత్యంగా కలసి మెలసి ఏ విధంగా పని చేశామో, అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా పని చేస్తూ పేదలకు సేవలను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అడిగేవాడై లేడని ఇష్టానుసారంగా నకిలీ సదరన్ సర్టిఫికెట్లు

**40 కొట్టు సదరన్ పట్టు**

**డాక్టర్ల తంతు గ్రామ లీడర్ ల కమిషను బ్రోకర్లు**

**పాలేరు డివిజన్లో 4 మండలాల్లో నకిలీ సదరన్ సర్టిఫికెట్లు**

అక్షరవిజేత నేలకొండపల్లి
ప్రతి గ్రామంలో తప్పుడు పత్రాలతో  ఒంటరి మహిళ  పెన్షన్లు
మెంటల్ లేకున్న మెంటల్ సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్లు
కాలు వంకర లేకున్నా వికలాంగుల సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్లు
అక్రమ పింఛనులు అధికారులు పట్టించుకోని ఎడల  ప్రభుత్వ ఖజానా లుటి అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది నిద్రపోతున్న అధికారులు ఎంపీడీవోలు కార్యదర్శులు అన్నీ తెలిసి కూడా విచారణ చేయని అధికార యంత్రాంగం 2014 నుండి ఇదే తతంగం జరుగుతుంది ఒకపక్క భర్తలు ఉన్న ఒంటరి మహిళ పెన్షన్లు
బిఆర్ఎస్ గవర్నమెంట్ లో ఇష్టానుసారంగా జరిగిన నకిలీ సదరన్ సర్టిఫికెట్ల అధికారులకు వాస్తవాలు చెప్పిన పట్టించుకోని పరిస్థితి
కార్యదర్శులు మాపై తిరగబడతారు,  అని భయపడుతూ మేము ఏం చేయమని చేతులెత్తేస్తున్నారు
పెన్షన్ కట్ అంటే భర్తను ఇంటి నుంచి వెళ్లగొట్టే పరిస్థితి
అక్రమ పెన్షన్ లు ఆలోచన ప్రజలకు ఎందుకు వచ్చింది. గ్రామాలలో దొంగ లీడర్లు, బ్రోకర్ లీడర్లు డబ్బులు తీసుకుని 40000, 30 వేల రూపాయలు చొప్పున లీడర్లు కమిషన్ తీసుకుని ఇలాంటి సర్టిఫికెట్లు ఇప్పిస్తూ అక్రమ పెన్షన్లకు కారకులైన లీడర్లు మళ్లీ అదే కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ లో ఉన్నారు.  కాంగ్రెస్ గవర్నమెంట్ లో పారదర్శకంగా జరగాలని  ఖమ్మం జిల్లాలో ముగ్గురు మినిస్టర్లు ఉన్నారు.  ఇలాంటి నకిలీ సర్టిఫికెట్లపై నకిలీ పెన్షన్ల పై స్పందించి ప్రభుత్వం ఖజానా లుటి కాకుండా నిజమైన వికలాంగులకు నిజమైన ఒంటరి మహిళలకు న్యాయం జరగాలని రాష్ట్ర మంత్రులు ప్రత్యేకమైన చర్యలు చేపట్టి అక్రమ పెన్షన్లు ఎరివేయాలని మంత్రులను కోరుతున్నాము. సోమవారం జరిగే కలెక్టర్ గ్రీవెన్స్ లో ప్రత్యేకంగా కంప్లైంట్ ఇవ్వటం జరుగుతుంది. వీటిపై ఆర్టిఐ వేసి సమాచారం ఇవ్వమంటే ఇంతవరకు డాక్టర్లు సమాచారం ఇవ్వలేదు భయపడుతున్నారు, త్వరలో కలెక్టర్ దృష్టికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కంప్లైంట్ ఇవ్వబోతున్నాము. నకిలీ పెన్షన్లు ఎరివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈ రెండు మూడు రోజులలో  కాంగ్రెస్ గూటికి గద్వాల ఎమ్మెల్యే.

**- కారు దిగేందుకు సిద్ధమైన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి..**

**- అనుచరులతో వెల్లడి ఈనెల 6 లేదా 9న హస్తం గూటికి**



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
మా  నిజకవర్గ ప్రజలు బాగుండాలంటే పార్టీ మారక తప్పదు.
కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ పాలమూరు సక్సెస్ అవుతోంది.త్వరలోనే భారాసలోని ఆ సీనియర్ ఎమ్మెల్యే కారు దిగిందికి సిద్ధమయ్యారు. కొన్నాళ్లుగా సాగుతున్న ప్రచారానికి తన అనుచరులతో సమావేశమై క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 6న లేదా 9న కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లుగా డేట్ కూడా ఫిక్స్ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లో రెండు నిజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికల్లో  భారాస విజయం సాధించిన సంగతి అందరికి తెలిసిందే . ఒకటి గద్వాల్, మరొకటి అలంపూర్. ఆ ఇద్దరి లో ఇప్పుడు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమయ్యారు. బుధవారం నాడు నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు,ముఖ్య అనుచరులతో సమావేశం కాగా..అందరూ కాంగ్రెస్ లోకి వెళ్లాలని సూచించారని, మన నిజ వర్గం అభివృద్ధి కావాలంటే పార్టీ మారక తప్పడం లేదని ఎమ్మెల్యే వర్గాలు కూడా చెప్పుకొస్తున్నాయి..వరుస ఓటములతో జిల్లాపై పట్టుకు ప్రయత్నాలుబి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అందులో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకే జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. భారాసకు ఇద్దరే ఉన్నారు. కానీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిని చవి చూసింది. ఆ తర్వాత జరిగిన పార్ల మెంట్ ఎన్నికల్లో బీజేపీ మహబూబ్నగర్ ఎంపీ స్థానాన్ని గెలుచుకుంది. దీంతో సీఎం పాలమూరు జిల్లాపై పూర్తి పట్టుకు ఆపరేషన్ ఆకర్షకు తెరలేపారని హస్తం వర్గాలు వెల్లడిస్తూ వచ్చాయి. గద్వాల ఎమ్మెల్యేతో సంప్రదింపులు చేయడం ఆయన కొద్ది రోజులుగా నాన్చుతూ చివరికి కారు దిగడానికి సిద్ధమైయ్యారు. మరోవైపు మాత్రం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి రాకను స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడిస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఆయన రాకను ఎవరూ ఒప్పుకోవడం లేదని గద్వాల నియోజకవర్గ ఇంఛార్జ్ సరితా తిరుపతయ్య అన్నారు. ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలోకి వచ్చేందుకు కొంత మంది ఆసక్తి చూపిస్తారని ఎద్దేవా చేశారు..ముమ్మాటికి ఎవరు ఎన్ని మాటలు  చెప్పినా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైంది...

## అల్లూరి సీతారామరాజు 127వ జయంతి

అక్షర విజేత మైలవరం ప్రతినిధి
ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం – విజయవాడ రూరల్ మండలం (గొల్లపూడి) అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర స్థానిక పార్టీ నేతలతో కలిసి గొల్లపూడి కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు  చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీతారామరాజు ఆశయాలకనుగుణంగా యువత



పనిచేయాలన్నారు. చిన్న వయసులోనే గిరిజనులు సమస్యలు పై పోరాటం చేసి స్వతంత్ర పోరాటం లో ప్రాణాలు కోల్పోయారన్నారు. అల్లూరి పోరాట పటిమ యువత అలవర్చుకోవాలని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి మన్యవాసులలో ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సేవలను ఆయన కొనియాడారు. అల్లూరి మరణం లేని విప్లవ వీరుడు.. తెలుగు జాతికి, దేశానికి స్ఫూర్తి ప్రధాత.. అడవి బిడ్డలకు ఆరాధ్య దైవమన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూలై 5,2024

# కొమురవెల్లిలో జడ్పిటిసి, ఎంపీటీసీల పదవి కాల వీడ్కోలు సమావేశం





అక్షర విజేత, విజేత: కొమురవెల్లి మండల కేంద్రంలో జడ్పిటిసి, ఎంపీటీసీల పదవి కాలం పూర్తి అయినందున గురువారం రోజున వీడుకోలు సమావేశం జరుపుకున్నారు. ఈ వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరు అయ్యారు. జనగామ ఎమ్మెల్యే సమావేశంలో మాట్లాడుతూ వారి ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని, సేవను ఉద్దేశించి వారికి అభినందనలు తెలిపారు. వారికి శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు.

# జూనియర్ కాలేజీ కొరకు ఎంపీ. డీకే. అరుణ కు వినతి పత్రం..



అక్షర విజేత జడ్చర్ల..
పాలమూరు జిల్లా కేంద్రం అన్నపూర్ణ గార్డెన్ లో జరగబోయే అభినందన సభకు వెళ్లే మార్గంలో రాజపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో ఎంపీ గా గెలుపొందిన తరువాత మొదటి సారిగారిగా రాజాపూర్ మండలానికి విచ్చేసిన ఎంపీ.డీకే అరుణమ్మకు రాజపూర్ బిజెపి నాయకులు ఏబీవీపీ నాయకులు ఘనా స్వాగతం పలికారు. రాజపూర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కోసం డీకే అరుణమ్మ కి బిజెపి నాయకులు ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎంపీ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి మీ మండలానికి కచ్చితంగా వచ్చే విధంగా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. గతంలో కూడా జూనియర్ కాలేజీ గురించి ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్ బాలా త్రిపుర సుందరి, బిజెపి మండల అధ్యక్షులు కావాలి రామకృష్ణ,ఏబీవిపి నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తీరు మార్చుకోని ఆర్ఎంపి, పిఎంపి లు -పట్టించుకోని వైద్యారోగ్యశాఖ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాతో పాటు నగరంలో ఆర్ఎంపీ, పీఎంపీ లకు వైద్య ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు జారీ చేసిన కొందరు ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు తమ తీరు మార్చుకోవడం లేదు. నిబంధనల మేరకు ఆర్ఎంపీ, పీఎంపీ లు క్లినిక్ లో ప్రథమ చికిత్స చేయాల్సి ఉండగా కొందరు వైద్యులు ఇప్పటికి సూది మందు, సెలైన్లు రోగులకు ఎక్కిస్తున్నారు. అత్యవసర చికిత్సలను చేస్తు, తమ క్లినిక్ లోనే మందుల దుకాణాలు నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో ఏకంగా పడకలను సైతం ఏర్పాటు చేసుకొని సెలైన్లు ఎక్కిస్తున్నారు. ప్రథమ చికిత్సను మరిచి సొంతంగా మందులు రాసివ్వడం, వారే విక్రయించడం చేస్తున్నారు. నగరంలోని మైనారిటీ ఏరియాలలో, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లోనూ ఆర్ఎంపీ, పీఎంపీలు ఆడిందే ఆటగా సాగుతున్నది. ప్రైవేటు దవాఖానలు, డయాగ్నోస్టిక్ సెంటర్లతో చేసుకున్నముందస్తు ఒప్పందాలతో తమవద్దకు వచ్చే వారిని ఆర్ఎంపీ, పిఎంపీలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పరీక్షల పేరుతో ల్యాబ్ లకు, మెరుగైన వైద్యం పేరుతో ప్రైవేటు దవాఖానలకు పంపుతూ కాసులు దండుకోవడమే కాకుండా అందినకాడికి దోచుకుంటున్నారు. తాము చెప్పిన దవాఖానకు వెళ్లకుంటే మరో సారి సంప్రదించే జనాలకు ప్రథమ చికిత్స చేయకుండా, ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జిల్లాలో పట్టణాలు, పల్లెల్లో కలిపి సుమారు 3వేల వరకు ఆర్ఎంపీ, పీఎంపీలు ఉన్నారు. ప్రైవేట్ దవాఖానల నిర్వాహకులు ఆర్ఎంపి. పిఎంపీల వివరాలను సేకరించి వారిని సంప్రదిస్తున్నారు. దవాఖానలో చేరిన రోగి బిల్లులో 40 నుంచి 50శాతానికి పైగా కమీషన్ ఇచ్చేలా ముందస్తుగానే ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఒప్పందం ప్రకారం వారం, నెలకోసారి కమిషన్ ముట్టజెప్పున్నారు. ఇదే అదనుగా కొంతమంది ఆర్ఎంపి, పిఎంపీలు తాము పంపించే దవాఖానలో తక్కువ ఫీజు తీసుకుంటారంటూ రోగులను ప్రైవేటు దవాఖానలకు పంపి కమీషన్లు దండుకుంటున్నారు. ఫిర్యాదు చేసినా వైద్యశాఖ అధికారులు పట్టించుకున్న దాఖాలాలు కనిపించడంలేదు. వారి ఆగడాలపై కొందరు ఫిర్యాదు చేస్తే కొంతమంది ఆర్ఎంపి, పిఎంపిలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోకి వచ్చి సిబ్బందికి ముడుపులు చెల్లించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే ఆర్మూర్ రెండు క్లినిక్ లు, అర్సపల్లిలో ఒక క్లినిక్ సీజ్ చేసిన విషయం తెలిసిదే. నగరంలోనే 400 వరకు ప్రైవేట్ దవాఖానాలు ఉండగా, ఇందులో 50 వరకు మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖానలు ఉన్నాయి. పేరుకు మాత్రమే మల్టీ స్పెషాలిటీ దవాఖానలు, అందులో ఒకరు లేదా ఇద్దరు డాక్టర్లు మాత్రమే సేవలందిస్తారు. సిబ్బంది ఉండరు, బిల్లులు మాత్రం లక్షల్లో వేస్తారు. ఆర్ఎంపీ, పిఎంపిలు రెఫరల్ చేయడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఒకప్పుడు ఎంబిబిఎస్, ఎండీ ఆ పైన చదివిన వారు మాత్రమే క్లినిక్ లు పెట్టుకొని రోగులకు వైద్యం చేసే వారు. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారింది, ముగ్గురు నలుగురు కలిసి ఈ దందాలోకి దిగుతున్నారు. భవనాలను అద్దెకు తీసుకొని వైద్యులను నియమించుకొని దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడి కేవలం ఏడాదిలోపే సంపాదించేలా ప్రణాళిక వేసుకొని కమీషన్ల దంచాకు తెరతీస్తున్నారు. ఇందుకోసం గ్రామాల్లోని ఆర్ఎంపీ పీఎంపీలతో కమీషన్లు మాట్లాడుకుంటుండడం విశేషం. జిల్లాలో గతంలో ఒక్కడే ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులుగా ఉండగా ప్రస్తుతం నాల్గు అసోసియేషన్ లు తయరయ్యాయి. ప్రస్తుతం జిల్లాలో నాల్గు ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ లను ఏర్పాటు అయ్యాయి. వీరు కార్పొరేట్ ఆస్పత్రిలలోని వైద్యులతో లాలుచి పడి కమీషన్ లను దండకుంటున్నారు.

# జడ్పీ ఎచ్ ఎస్ కారుకొండ పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం



అక్షర విజేత జడ్చర్ల..
మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని జడ్పీ ఎచ్ ఎస్ కారుకొండ పాఠశాలలో పదోన్నతి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మరియు వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాశరథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రమోషన్ బదిలీల పై వెళ్ళిన ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు దాశరథ్ మాట్లాడుతు, కారుకొండ గ్రామం నుండి ప్రమోషన్ బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు అందరూ వారు వెళ్లిన పాఠశాలల్లో, కారుకొండ పాఠశాల నుండి వెళ్లిన ఉపాధ్యాయులు కష్టపడి క్రమశిక్షణతో పనిచేయాలని తమ వృత్తిలో మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు.వారి స్థానంలో కొత్తగా వచ్చిన వారు వారి కంటే ఎక్కువ పాఠశాల విద్యార్థులపై శ్రమ చూపించి ఈ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యం. పి. టి. సి. శ్రీ గోపాల్, పాఠశాల ఎ ఎ పీ చైర్మన్ శ్రీమతి అనూరాధ, సన్మాన గ్రహీతలు గౌరవ ఉపాధ్యాయులు పవన్ కుమార్, రాజారావు, రెహమాన్, శ్రీమతి రాధా మేడం, క్రిష్ణ కుమార్, రాఘవేందర్, శ్రీనివాసులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఉపాద్యాయులను పూల మాలలు, శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# దశ దిన కర్మకు హాజరైన మాజీ ఛైర్మన్



అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి గ్రామంలో పానుగంటి లక్ష్మి ఇంటివల స్వర్గస్తులవగా దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించినమహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు కార్యక్రమంలో రామడుగు అచ్యుత్ రావు రాయపర్తి మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ , సాయి, సురేష్, మాజీ సర్పంచ్ ఆనంద్ శ్రీనివాస రెడ్డి మైసయ్య, తదితరులు నివాళులర్పించారు.

# చెన్నూరు దళిత యూత్ నియామకం.



అక్షర విజేత మందమర్రి
చెన్నూరు దళిత యూత్ నియామకం జరిగినట్లు అధ్యక్షులు మంతెన సదానంద ం ఉపాధ్యక్షులు గాలి పెల్లి సురేందర్లు గురువారం ఒక పట్టాల్లో పేర్కొన్నారు. చెన్నూరు దళిత యూత్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి వేణు సంయుక్త కార్యదర్శిగా రామంచ తిరుపతి కోశాధికారిగా ఎరుపుల కిరణ్ కుమార్ కార్యనిర్వాహక సభ్యులుగా ఆకారం రమేష్, కన్నూరి రాంబాబు డెక్కన్ ప్రసాద్ కనకం రామకృష్ణ ఆవునూరి శంకర్ లింగంపల్లి శ్రీధర్ దాసరి నరేష్ మంతెన రమేష్ దాసరి శేఖర్ చొప్పదండి స్వామి ఏల్పుల నోయల్ మంతెన మురళి లను నియమించినట్లు వారు పేర్కొన్నారు. దళితుల అభివృద్ధి కోసం సాగే పోరాటంలో నిరంతరం ఈ యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ముందుంటారని వారి పేర్కొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద122 వర్ధంతి వేడుకలు




అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 122 లో స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు ఆదర్శమని ఆయన చిన్న వయసులో ప్రపంచ దేశాలకు పరిచయమై యువతకు దిక్సూచిగా నిలిచారు. నేటి యువత అతనిని ఆదర్శంగా తీసుకొని శాంతియుతంగా ఉండాలి. చెడు అలవాటులకు బానిసలకు కాకుండా దేశానికి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, రిటైడు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంకం చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి,చెరిపల్లి జయలక్ష్మి, ముసిని సత్యం,వనం శ్రీనివాసులు,గౌరోజు బ్రహ్మచారి,కూరెళ్ళ రామకృష్ణ, నేతాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట్ కేసీఆర్ నగర్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

అక్షర విజేత సిద్దిపేట

పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.బుధవారం రోజు సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రజలను ఉద్దేశించి అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి, మట్లాడుచు ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల జూలై 1 నుండి భారతదేశ వ్యాప్తంగా నూతన చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు ఈ చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు. ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్-(40),లిక్కర్ 20 లీటర్లు, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో 10,000 రూపాయల విలువ గలవి సీజ్ చేయడం జరిగింది వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్ళవచ్చు, లిక్కర్ మరియు గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక



కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు. బుధవారం రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. కాలనీలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు.

సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన9 వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సి ఆర్ పి .పోర్టల్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ స్ సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టలతో మహిళలకు మరింత రక్షణ

అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది జూన్ నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత,భరోసా జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఈవెటీజర్స్ 34 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.మహిళా పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ సెంటర్, భరోసా సెంటర్, కు కౌన్సిలింగ్ గురించి వచ్చే మహిళల ఉపాధి లేనివారికి ఉపాధి కలిగించడం గురించి పోలీస్ కమిషనర్ ఆసక్తిగల 48 మంది మహిళలకు సిద్దిపేట పట్టణం కోటిలింగాల టెంపుల్ ఆవరణలో ఉన్న ఆంధ్ర బ్యాంక్ వారి యొక్క సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రంలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిపై శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జూలై 1 నుండి భారత దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతుంది సంబంధిత బాధితులకు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు



అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లోలి గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు గురువారం 4 తారీకు వరకు1075 వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి (1054) కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను ప్రారంభించిన శ్రీమతి సరిత తిరుపతయ్య

అక్షర విజేత మానవపాడు మండలం

.మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంచనా విలువ 20 లక్షలు జిల్లా పరిషత్ నిధుల నుండి నిర్మాణం జరిగిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన .జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య .ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ



సర్పంచ్ చిన్న దేవుడు, మాజీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్, సోమన్న గౌడ్,కొండయ్య,రవి, వజ్ర,దేవరాజ్, డిప్యూటీ ఆంజనేయులు స్పెషల్ ఆఫీసర్ రాఘవేంద్ర, కాంట్రాక్టర్ వెంకటేష్,భాస్కర్, పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్స్పషల్ ఆఫీసర్ రాఘవేంద్ర, కాంట్రాక్టర్ వెంకటేష్,భాస్కర్, పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్

## పసిపాప మృతి.. కుటుంబ సభ్యుల ఆందోళన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

వైద్యుల నిర్లక్ష్యంతోనే మా పాప చనిపోయిందని కుటుంబ సభ్యులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. దహేగాం మండలం కలవాడ గ్రామానికి చెందిన సమిత, రమేష్ లకు గత సంవత్సరం వివాహం అయ్యింది. కాగజ్ నగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో మొదటి కానుపులో అమ్మాయి జన్మించగా, 24 గంటల తరువాత పాప మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎన్టిఆర్ చౌరస్థాలో కుటుంబ సభ్యులు రాస్త్రారోకో నిర్వహించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం

### లక్ష్మీ నరసమ్మ కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన డి.లక్ష్మి నరసమ్మ కు చికిత్స నిమిత్తం (సీఎంఆర్ ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుటుంబ సభ్యులకు 2,50,000 రూపాయల విలువ గల ఎల్ ఓ సి ని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు.

## మహనీయుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి.సిపిఎం



అక్షరవిజేత:చింతలపూడి.

చింతలపూడి పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహనీయులు మన్యంవిప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి మరియు పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఒకరైన అల్లూరు సత్యనారాయణ పదవ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ఎమ్.వరలక్ష్మి దేవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మన్యం విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్రోద్యమ పోరాటం,గిరిజన హక్కులకై బ్రిటిష్ వారితో పోరాడిన విధానాన్ని పట్టణసిపిఎం పార్టీ కార్యదర్శి ఎస్..సూర్య కుమార్ వివరించారు.సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పి .రంగయ్య పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలో విద్యార్థి దశ నుండి పోరాటాలలో పాల్గొని జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం అనంతరం సిపిఎం పార్టీ నిర్మాణంలో అల్లూరు సత్యనారాయణ త్యాగం మరు వలేనిదని, పార్టీ నిర్మాణం కోసం తన యావదాస్తిని త్యాగం చేసిన మహానుభావుడని ఉమ్మడి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శిగా దశాబ్దాలుగా జిల్లాలో పార్టీ నిర్మాణానికి చేసిన కృషి త్యాగం మరువ లేనిదని అన్నారు.ఇదే తేదీ అమరులైన తెలంగాణ సాయిధ రైతంగా పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య,మహిళా అభ్యున్నతికి కృషిచేసిన ఐద్వా నాయకురాలు మానుకొండ సూర్యవతి వర్ధంతి సందర్భంగా సభ నివాళులర్పించింది .ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు కె.అనురాధ ,పి.గోపలక్ష్మి , ఎస్. జోషి , డి .సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు






## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన: డిప్యూటీ ఎంఆర్ఓ రాజీవ్ రెడ్డి..



అక్షర విజేత జడ్చర్ల..
కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను జడ్చర్ల కేంద్రం లోని ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను డిప్యూటీ ఎంఆర్ఓ రాజీవ్ రెడ్డి పంపిణీ చేశారు,ఈ కార్యక్రమం లో 100 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించినట్లు తెలిపారు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు వెంటనే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని డిప్యూటీ ఎంఆర్ఓ రాజీవ్ రెడ్డి అన్నారు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచించినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం, అశోక్, టౌన్ అధ్యక్షుడు మిన్ హజ్, ఖాజా పాషా సర్ఫరాజ్,ఖాయ్యుం, బెన్యూ ఎర్ర ఆనంద్ ,ఖాజా, తదితరులు పాల్గొన్నారు,

## షాదీ ముబారక్ చెప్తున్నాను పోచారం శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత బాన్సువాడ ఆర్సి నియోజక వర్గం
గురువారం రోజున బాన్స్వాడ పట్టణంలోని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి ఆఫీసులోషాదీముబారక్ పథకంలో మంజూరైన 5 చెక్కులను బాన్సువాడ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు ఈరోజు అందజేసిన మాజీ మంత్రి, మాజీ శాసనసభ సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు.మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, %=ఋా% రమేశ్ రాథోడ్, తాహాశిల్దార్ వరప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చేయూత అందించిన పోచారం సోనీ రెడ్డి కి, ధన్యవాదాలు తెలిపిన వరల్డ్ బాక్సింగ్ క్రీడాకారిణి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
ఇటీవల జూన్ 20-26 తేదీ లలో భూటాన్ దేశం లోని ఫెన్సులింగ్ నందు జరిగిన అంతర్జాతీయ గ్రాప్లింగ్ టౌర్నమెంట్ లో బంగారు పతకం సాధించిన ప్రతిభ తక్కడ్ పల్లి కి స్పాన్సర్షిప్ అందించిన సోని రెడ్డి పోచారం ని కలిసి ప్రతిభ తక్కడ్ పల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఇటీవల జూన్ 20-26 తేదీ లలో భూటాన్ దేశం లోని ఫెన్సులింగ్ నందు జరిగిన అంతర్జాతీయ గ్రాప్లింగ్ టౌర్నమెంట్ లో బంగారు పతకం సాధించిన ప్రతిభ తక్కడ్ పల్లి కి స్పాన్సర్షిప్ అందించిన సోని రెడ్డి పోచారం ని కలిసి ప్రతిభ తక్కడ్ పల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

## విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతం

### కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని నీట్ అవుతావుకలపై విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేపట్టాలి



అక్షర విజేత, కొమురవెల్లి:
దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్ ఈరోజు చేర్యాల పట్టణం కొమురవెల్లి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు సంపూర్ణంగా బంద్ చేపట్టడం జరిగింది దాని అనంతరం ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ వారు మాట్లాడుతూ కొమురవెల్లి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కళాశాల వెళ్లి బాయ్ కట చేయడం జరిగింది. దేశంలో జరుగుతున్న నీట్ అవకతవకలపై సెట్టింగ్ జెడ్ తో విచారణ జరిపించి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని అలాగే పరీక్షను మళ్లీ నిర్వహించాలని లీకేజ్ కారుకులైనటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని నీటి పైన స్పందించాలని కోరారు చేపట్టిన బంద్ విజయవంత ముగిసింది కోరారు విద్యార్థులకు న్యాయం చేయకపోతే విద్యార్థి సంఘాలుగా అనేక ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అత్తిని హారిక వినోద్ బండి అరవింద్ సంజు శివ సన్నీ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట మండలంలో భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక..



అక్షర విజేత జడ్చర్ల.
రైతు సమస్యల పరిష్కారంలో భారతీయ కిసాన్ సంఘ్ ముందు ఉంటుందని రంగారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సంఘ అధ్యక్షులు గజేందర్ పేర్కొన్నారు. గురువారం రోజు మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని వయోవృద్ధుల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారతీయ కిసాన్ సంఘ్ 1978 సం" నుంచి రైతు సమస్యల కోసం పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి విద్యుత్, రెవెన్యూ,మార్కెటింగ్ సమస్యలు ఉన్నాయని,రైతులు సంఘాలుగా ఏర్పడితమ సమస్యల పరిష్కారాల కోసం కృషి చేయాలని అన్నారు. పాలమూరు జిల్లా అధ్యక్షులు ఏదుట్ల రామిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని 12 గ్రామాలలో రైతు సంఘాలు పనిచేస్తున్నాయని అన్నారు.రైతులకు విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని అన్నారు.జిల్లా కార్యదర్శి పప్పు నరేందర్ మాట్లాడుతూ, విత్తనాలు,పురుగుల మందులు, పార్టిలైజర్స్ కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా నవాబుపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అధ్యక్షులుగా జెట్టి రాములు,ఉపాధ్యక్షులు పప్పు రఘునందన్ రెడ్డి,/ బి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శిగా ఏదుట్ల రామ్మోహన్ రెడ్డి, కోశాధికారిగా కె. ప్రతాపరెడ్డి, మరో 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు చిగుళ్లపల్లి నర్సింలు, వెంకటేశ్వర అప్ప,వివిధ గ్రామాల భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు, కార్యదర్శులు,పాల్గొన్నారు.

## బలగేరాలో ప్రైవేటు ఆసుపత్రి సీజ్




అక్షర విజేత గట్టు మండలం
గట్టు మండలం ,గట్టు గ్రామం, బలిగెర గ్రామం , మాచర్ల గ్రామం లోని ఆర్ఎంపీలు నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు....ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ శశికళ మరియు ఉప- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్కే సిద్దప్ప మరియు మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి స్రవంతి మరియు కె. మధుసూదన్ రెడ్డి బల్గేరా గ్రామంలో ఎస్ .కేశవ నాయుడు , అన్ రిజిస్టర్ ప్రాక్టీషనర్, "సాక్షి పాలి క్లినిక్ " అనే పేరుతో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 మరియు రూల్స్-2011 ప్రకారం ఎటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోకుండా " సాక్షి పాలి క్లినిక్" నిర్వహిస్తున్నారు..ఈ పాలి క్లినిక్ లో ఆక్సిజన్ సిలిండర్లు ( ఆక్సిజన్ శాతాన్ని కొలిచే మిషన్) మిషన్ , 5 బెడ్స్, ఐ వి స్టాండ్స్, అధిక మొత్తంలో మెడిసిన్స్ (మినీ ఫార్మసీ) ప్రవేట్ హాస్పిటల్స్ కు రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ప్రైవేటు ల్యాబ్స్ కు ప్రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ఉండడము, ఈ వ్యక్తికి అల్లోపతి ప్రాక్టీస్ చేసేందుకు ఎటువంటి అర్హత లేనందువల్ల మరియు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా"" సాక్షి పాలి క్లినిక్"" నిర్వహిస్తున్నందువల్ల, జిల్లా అధికారులు ఈ క్లినిక్ ని మూసివేయడం జరిగింది...అదేవిధంగా, బల్గేరా గ్రామంలో 'నర్సింలు' నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రంలో అధిక మొత్తంలో యాంటీబయాటిక్స్ పెయిన్ కిల్లర్స్ , ఇంజక్షన్స్ , సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్, నేబలైజర్, అధిక మొత్తంలో మెడిసిన్స్ ఉన్నందువల్ల ,ఈ మెడిసిన్న్ని సీజ్ చేయడం జరిగింది. ఇకపై ప్రథమ చికిత్స ప్రకారం చికిత్సలు నిర్వహించకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందించినట్లయితే క్రిమినల్ కేస్ బుక్ చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు ఆదేశించారు.గట్టు గ్రామంలో రాఘవేంద్ర గుప్తా,అనే వ్యక్తి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు, ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో వాడిన సిరంజిలు సూదులు, కాటన్, గ్లూకోజ్ బాటిళ్లు, వైల్స్, అంపుల్స్, అన్ని ఒకటే బాక్స్ లో వేయడం జరిగింది వీటిని అన్నిటిని బయో మెడికల్ వేస్టేజ్ ప్రకారము డిస్కార్డు చేయవలసిందిగా జిల్లా అధికారులు ఆదేశించడం జరిగింది లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారము చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు.

## రైతు భరోసా పై రైతుల అభిప్రాయాలను సేకరించిన జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి.




అక్షర విజేత ఆర్సి బాన్సువాడ నియోజకవర్గం
సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ త్వరలో రైతులకు అందజేయనున్న రైతు భరోసా, రైతు రుణమాఫీ పై ప్రజాభిప్రా సేకరణ చేపట్టాలని ఆదేశించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా మహాజన సభ నిర్వహించి రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు . గురువారం కామారెడ్డి జిల్లా బీర్కూర్ రైతు వేదిక లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా వ్యవసాయ అధికారి నీ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ , వ్యవసాయ శాఖ బీర్కూర్ వారి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రం ప్రవేశ పెట్ట దల్చిన రైతు బంధు / రైతు భరోసా పథకం అమలుకై సహకార సంఘాల సభ్యుల, ప్రజాప్రతినిధుల , రైతుల అభిప్రాయాల సేకరణ కొరకు ప్రత్యేక సర్వ సభ్య సమావేశం గురువారం మహాజన సభ నిర్వహించడం జరిగింది. రైతు వేధిక బీర్కూర్ మండల కేంద్రం నందు రైతుల మహాజన సభ సహకార సంఘం పరిధిలోని అన్ని గ్రామాల రైతుల సమక్షంలో నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిదిగా నేటి సమావేశ ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారిని జే భాగ్య లక్ష్మి , హాజరై రైతు భరోసా రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఉద్యేషించి మాట్లాడారు. హాజరైన 50 మంది రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమములో నేతలు ఒక్కక్కరు విడివిడిగా వారి అభిప్రాయాలు తెలపగా వాటిని అన్నిటినీ క్రోడీకరించి తీర్మానముతో అందరి సంతకాలు చేసి, ఉన్నత అధికారికి వారి ద్వారా క్యాబినెట్ సబ్ కమిటీకి పంపనున్నారు. ఈ కార్యక్రమములో తిలకేశ్వర్ రఘు, డ్రోనవల్లి అశోక్, సందీప్, బస్వరాజు, సహకార సంఘం ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, అవారి గంగారాం, ఆరీఫ్, శశి, పోగు నారాయణ, కొరిమే రఘు, సనేపు గంగారాం, ఇంగు రాములు, పడ్తే నారాయణ, అశోకప్ప, యమ రాములు, కిషోర్, మోగులయ్య, సహకార సంగం క్లస్టర్ అధికారి కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి కమల, సీనియర్ ఏఈఓ శ్రావణ్ కుమార్, సిఈఓ మల్లోడ్డి విట్టల్, సహకార సంఘం డైరెక్టర్లు, సభ్యులు, రైతు సోదరులు, గ్రామ పెద్దలు పెద్ధలు అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశములో వారి అభిప్రాయాలు తెలిపారు.ఈ కార్యక్రమాలు మండలములోని దామరంచ, భైరాపూర్ సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు జరిగాయి.

## త్రిబుల్ ఐటీ సీటు సాధించిన తస్లీమ్ కు సన్మానం



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఇటీవల విడుదలైన త్రిబుల్ ఐటీ ర్యాంకింగ్స్ లో ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బహదూర్ ఖాన్ తనయ తస్లీమ్ తన ప్రతిభను సాటి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన సందర్భంగా స్థానిక టిఆర్ఎస్ నాయకులు కోట లోకేష్ గురువారం తస్లింను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టతరమైన పోటీని నెగ్గి బాసరలో సీటు సాధించినందుకు అభినందిస్తూ ఇంకా ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గద్దల శ్రీనివాసరావు, మేకల రమేష్, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొని విద్యార్థిని అభినందించారుస్థానిక టిఆర్ఎస్ నాయకులు కోట లోకేష్ గురువారం తస్లింను శాలువతో సన్మానించి గురువారం తస్లింను శాలువతో సన్మానించిశుభాకాంక్షలు తెలియజేశారు. కష్టతరమైన పోటీని నెగ్గి బాసరలో సీటు సాధించినందుకు అభినందిస్తూ ఇంకా ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గద్దల శ్రీనివాసరావు, మేకల రమేష్, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొని విద్యార్థిని అభినందించారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 5,2024
హైదరాబాద్

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



అక్షరవిజేత,టేక్మాల్
నిరుద్యోగుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో టేక్మాల్ తహసీల్దార్ క్రిష్ణకు వినతిపత్రం అందజేశారు.తహసీల్దార్ కు వినతిపత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులుప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టిన బీజేవైఎం, బీజేపీ నేతలునిరుద్యోగుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు బీజేవైఎం ఆధ్వర్యంలో టేక్మాల్ తహసీల్దార్ క్రిష్ణ కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు వేస్తామని చెప్పి నేటికి నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరైంది కాదన్నారు. నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:100ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులు పెంచాలన్నారు. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించి, అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో 46ను వెంటనే రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ అధ్యక్షులు బిజెవైఎం మండల అధ్యక్షుడు వడ్ల పవన్ కుమార్ మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు,మండల ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు ,మండల ఉపాధ్యాక్షులు రాములు,అశోక్,ఏబివిపి అధ్యక్షులు మురళి,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ప్రవేశాలకు మరోసారి గడువు పొడిగింపు

అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటి. ఏల యందు నేషనల్ కౌన్సిల్ఫర్ బకేషనల్ ట్రేనింగ్ .ఎన్ సియుటి కోర్సుల యందు ప్రవేశాలకు రెండవ విడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. 10వతరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకొనవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. తెలంగాణ గౌట్ ఇన్ అనే వెబ్సైట్ ద్వారా 4 తారీకు-07 నెల నుండి 15 తారీకు-07 నెల తేది వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు వీలయినన్ని ఎక్కువ ట్రేడుల యందు ఆప్షన్స్ ఇచ్చుకోగలరు.ప్రభుత్వ ఏ.టి.ఐ సిద్దిపేటలో అందుబాటులో ఉన్న కోర్సులు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్,డెల్మాన్ సివిల్, కోపా కంప్యూటర్ 4 మరియు మెకానిక్ డిజిల్ కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ ఏ.టి.వీ ప్రిన్సిపాల్ ఎ కన్వీనర్ వి.వి. సుబ్బలక్ష్మి తెలిపారు .

## గద్వాల్ జిల్లా లో బి. సి. హాస్టల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేష్ .



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల్ జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో చదువుతున్నా విద్యార్థులకు వివిధ గ్రామల నుంచి జిల్లా కేంద్రనికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు హాస్టల్ వసంతి లేక విద్యకు దూరమౌన్నారు అందువల్ల మరొక బ. సి.హాస్టల్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా ప్రస్తుతం ఉన్న హాస్టల్ లో కనీస వసతులు కల్పించాలని అలాగే ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి హాస్టల్ లో సీటు కేటాయించాలని అదనపు కలెక్టర్ గారికకళాశాలలో చదువుతున్నా విద్యార్థులకు వివిధ గ్రామల నుంచి జిల్లా కేంద్రనికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు హాస్టల్ వసంతి లేక విద్యకు దూరమౌన్నారు అందువల్ల మరొక బ. సి.హాస్టల్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా ప్రస్తుతం ఉన్న హాస్టల్ లో కనీస వసతులు కల్పించాలని అలాగే ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి హాస్టల్ లో సీటు కేటాయించాలని అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో నరేష్, గణేష్, నరేష్, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు...

# గద్వాల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ లోకి చేరుకపై కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన.

అక్షర విజేత ధరూర్ మండలం
గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ధరూర్ మండలం కాంగ్రెస్ నాయకులు డి ఆర్ శ్రీధర్, జాంపల్లి వేంకటేశ్వర రెడ్డి, సీసాల వెంకట్ రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులుజోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరుకపై నిరసనగా ధరూర్ మండల్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యేను చేర్చుకోవద్దని ధరూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేశారు. మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విన్నదించేది ఒక్కటే గద్వాల్ లో కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణం రెండు బంగ్లాలే అటువంటి దురాచక నాయకులను మన పార్టీలో చేర్చుకుంటే మన పార్టీకి ఎంతో చెడ్డ పేరు వస్తుంది. కావున ఇలాంటి వారిని చేర్చుకోవద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ధరూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తల తరపున చేతిలో ఎత్తి నమస్కరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో. ధరూర్ మండలం వివిధ గ్రామాల సర్పంచులు చిన్నపాడు ఆంజనేయులు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాంపల్లీ వెంకట్రామి రెడ్డి, పోస్ట్. వెంకటన్న, పరుషరాము, లాజర్ దేవన్న, గోసి



గోవింద్, రాములు, నాగరాజు కుండ సత్యం, మరియు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు


# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి రంగారెడ్డి జిల్లా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి

అక్షర విజేత మహేశ్వరం
గ్యారెంటీల పేరుతో మహిళలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మహిళా మోర్చా నాయకురాళ్ళ డిమాండ్ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో, గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలలో ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చాలని బాలాపూర్ తహసిల్దార్,కి మహిళా మోర్చా నాయకురాలతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. రమాదేవి, మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా నవవధువులకు తులం బంగారం ఇస్తామని, వృద్ధ మహిళలకు, ఒంటరి మహిళలకు 4000 రూపాయల పింఛన్ ఇస్తామని, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని, 200 యూనిట్లు ఇంటి విద్యుత్ బిల్లులను పూర్తిగా మాఫీ చేస్తామని, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వ పథకాలకు అనేక కొర్రీలు పెడుతున్నారని, కాలయాపన చేస్తున్నారని, ఏ నిబంధన లేకుండా పథకాలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో మహిళలు రోడ్డుపై కొచ్చి ధర్నాలు చేసి, భవిష్యత్ కార్యక్రమం లో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇందిరా రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షురాలు నివేదిత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శిలు కావ్య, శ్వేత, జిల్లా అధికార ప్రతినిధి లతాశ్రీ, జిల్లా నాయకురాలు శ్రీలత , అనిత, కార్పొరేషన్ నాయకురాలు కావ్య, పద్మజ, సంగీత, మీనాక్షి, నాగమణి, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు



చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ



అక్షర విజేత మహేశ్వరం
అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత ఏడు నెలలైనా ఏడుగురికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. అధికారం చేపట్టిన వెంటనే హడావుడిగా ఊరూరా, వాడవాడలా రేషన్ కార్డుల కోసం కేంద్రాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకుని, అనంతరం వాటి ఊసే లేదని, వాటిని ప్రాసెస్ చేస్తున్నారా? లేక పారేశారా? అని కేఎస్ఆర్ గౌడ మాట్లాడారు. గురువారం హైదరాబాద్లోని మెట్టుగూడ పార్టీ కార్యాలయంలో జరిగిన జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ (జేఎస్టీయూసీ) కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసంఘటిత కార్మికులకు కొత్తగా ఈ-శ్రమ్ కార్డుల జారీ సమయంలో, అదే విధంగా వారు లేబర్ కమిషన్ నుంచి ఏదైనా సదుపాయం పొందే సమయంలో తెల్ల రేషన్ కార్డులో వారి పేరు ఉందా లేదా అని చూస్తున్నారని, రేషన్ కార్డులు లేక పోవడంతో అసంఘటిత కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని జేఎస్టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కేఎస్ఆర్ గౌడ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతూ కాలక్షేపం చేస్తోందని, సీఎం రేవంత్ సరిగా సీటు మీద కూర్చుండో లేదో కానీ పొద్దున్నలేస్తే ఢీల్లీ విమానంలో కనిపిస్తూ, ప్రజా పాలన గాలికి వదిలేశాడని అన్నారు. ఇప్పటికే 17 సార్లు ఢిల్లీ యాత్ర చేశాడని, కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పార్టీ పనుల పేర ఖర్చు చేశాడని, ఈ డబ్బు ఎవరు చెల్లిస్తారని కేఎస్ఆర్ గౌడ ప్రశ్నించారు. ఢిల్లీ పని లేకపోతే భారత రాష్ట్ర సమితి నాయకుల ఇళ్ల చుట్టూ తిరుగుతూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు . ప్రజలకు వర్తించే ప్రతి సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో లింక్ ఉంటుందని, అర్హులైన పేదలు అందరికీ తక్షణమే కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఎస్టీయూసీ కార్యదర్శులు మాటూరి కృష్ణ మోహన్, గోలుకొండ లక్ష్మీ నారాయణ, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడెం బిక్షపతి, జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, పార్టీ నాయకులు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో గద్వాల్ భారత బంద్ విజయవంతం

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లాగురువారం నీట్ పరీక్షను మరియు ఎన్టీఏ రద్దు చెయ్యాలని అఖిల భారత విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లాలో భారత్ బంద్ ను విజయవంతం చెయ్యడం జరిగిందని,ఎన్ఎస్ యూఐ, పీడీఎస్ యూ,ఏఐఎస్ఎఫ్,యూఎస్ఎఫ్ఐ విద్యార్థులు తల పెట్టిన బంద్ విజయవంతం అయిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ..నీట్ పరీక్ష బాద్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, నీట్ పరీక్షలో అవకతవకలను సుప్రీం కోర్ట్ జడ్జి తో విచారణ జరపాలని, కేంద్ర ప్రభుత్వం యొక్క చేతకాని తనానికి నీట్ పేపర్ లీకేజీ ఒక నిదర్శనం అని అన్నారు.యుద్దాలను ఆపే మోడీ పేపర్ లీకేజీ ఎందుకుఆపలేకపోయారు అని అన్నారు,24 లక్షల విద్యార్థుల భవితవ్యం అంధకారం మారింది అని అన్నారు.పేపర్ లీకేజీ వెనుక కేంద్ర ప్రభుత్వ నాయకుల హస్తం ఉందని అందుకే మోదీ నోరు ఇప్పడం లేదు అని అన్నారు. నీట్ మరియు ఎన్టీఏ ను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాము అన్నారు.ఈ కార్యక్రమం లో పీడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు హలీం పాషా, హరీష్, యూఎస్ఎఫ్ఐ




రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు..


## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా రఘునంతరావు

### చారకొండ మండల ప్రజా పరిషత్



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం ఎంపీపీ ఎంపీటీసీ ల పదవి కాలము పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం పాలన వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి మండల పరిషత్ ప్రత్యేక అధికారులుగా నియమించాలని కలెక్టర్లకు ఆదేశాలను జారీ చేయడంతో నాగర్ కర్నూల్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారిగా పనిచేస్తున్న రఘునంతరావు ను చారకొండ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నియమిచ్చుటకు ఉత్తర్వులు జారీ చేశారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు.వీరిని ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్,ఎంపీ ఓ వెంకటేష్ సాధారణంగా సన్మానించారు.

## సబ్బుబిళ్ళ మీద అల్లూరి సీతారామరాజు చిత్రం చిత్రించిన రామకోటి రామరాజు




అక్షర విజేత గజ్వేల్ :
మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని సబ్బుబిళ్ల మీద అల్లూరి చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఘనంగా నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాద గుండెల్లో వణుకు పుట్టించిన మన్యం విప్లవ వీరుడు యువతకు స్పూర్తి ప్రధాత తెలుగు తేజం అల్లూరి సీతారామరాజు అన్నారు. మన్యసీమ గాండ్రించిన మొనగాడు, తెల్ల దొరలను అడలించిన తెలుగుతల్లి బిడ్డడు మన అల్లూరి సీతారామరాజే అన్నారు.గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.

## నాయినేని సంపత్ రావుకు వేముల మహేందర్ గౌడ్ ఆత్మీయ పరామర్శ



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
నాయినేని సంపత్ రావు (ఎన్ఎస్ఆర్) ను బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆత్మీయంగా పరామర్శించారు. సంపత్ రావు తండ్రి రామారావు ఇటీవల పరమదించారు. కాగా ఆయన దశ దినకర్మకు హాజరైన వేముల మహేందర్ గౌడ్..రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శివైక్యం చెందిన రామారావు ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులు మనోధర్యం కలిగించాలని ఆ దేవున్ని వేడుకుంటున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు.

## పుట్టిన ఊరు కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప మనసున్న వ్యక్తి చంద్రబోస్.. - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ తన పుట్టిన ఊరు చల్లగరిగ గ్రామానికి తనకు దక్కిన ఆస్కార్ అవార్డు వచ్చిన సమయంలో తన గ్రామానికి ఆస్కార్ గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చి, హామీని నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి చంద్రబోస్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రూ.36 లక్షలతో చల్లగరిగ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆస్కార్ లైబ్రరీని చంద్రబోస్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం లైబ్రరీ ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని చంద్రబోస్ తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించి, చెట్టు నాటారు. అనంతరం రూ.36 లక్షలతో రెండంతస్తులతో ఏర్పాటు చేసిన లైబ్రరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పుట్టిన ఊరు కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి చంద్రబోస్ అని అన్నారు. చంద్రబోస్ తన చిన్నతనంలో ఇదే స్థలంలో ఉన్న పాత లైబ్రరీ లోనే చదువుకుని ఈరోజు ఈ స్థాయికి ఎదిగారని అన్నారు. తన వంతుగా లైబ్రరీ కోసం రూ. 10 లక్షలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే సభాముఖంగా తెలిపారు. అనంతరం చంద్రబోస్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘన సన్మానం చేశారు. చివరగా %===% సినిమాలో చంద్రబోస్ రాసిన నాటు నాటు పాట పాడి చంద్రబోస్ సందడి చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్య సంస్థల బంద్ విజయవంతం




అక్షర విజేత మరిపెడ:-
యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన నీట్ అవకతవకలపై సుప్రీం కోర్ట్ జడ్జ్ తో విచారణ జరిపించాలి అని అన్నారుఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని కోరుతూ నీట్ నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ%శీ% నీట్ అవకతవకలను సిబిఐ తో కాకుండా సుప్రీం కోర్ట్ జుడీషియల్ కమిటీ తో జరిపించాలని నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని అన్నారు.మోడీ తీసుకువచ్చిన 2020 నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి నీట్ పరీక్ష లో జరిగిన అక్రమాలకు ఈ విద్యా విధానం కారణం అని అన్నారు.నీట్ అక్రమాల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని , నీట్ పరీక్షను రద్దు చేసి గతంలో మాదిరిగా వీటి నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ, మండల కమిటీ నాయకులు సుప్రియ, స్వాతి, ప్రియాంక, ప్రణీత్, ప్రణయ్, సాయి, కుమారు, సతీష్ కుమార్, ప్రదీపు, మోహన్, ఎన్ ఎస్ యు ఐ, మండల అధ్యక్షులు శ్రీశైలం, సుమను, కార్తీకు, ప్రణయ్, సందీప్, శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అల్లూరి సీతారామరాజు -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వీర కిషోరం అల్లూరి సీతారామరాజు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని కోటగల్లీలో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్బంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుద పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రతేక అధ్యాయమని, అగ్గి పిడుగు, మన్నెం వీరుడు, తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటిన వీర కిషోరం మన అల్లూరి సీతారామరాజు అని ఆయన కోనియాడారు. భారత మాత దాస్యశృంకాలను తెంచడానికి సాగిన సమరంలో తన ప్రాణాలను త్యాగం చేసి మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదురించిన వీరుడు మన అల్లూరి అని, ఆ మహావీరుడు గిరిజన జాతిని ఏకం చేసి అణగారిన గిరిజన జాతిలో విప్లవ చైతన్యాన్ని రగిలించి గేరిళ్ల యుద్ధ నైపుణ్యలను నేర్పించి బ్రిటిష్ సామ్రాజన్ని గడ గడలడించిన వీరుడని అన్నారు. ఆ మహావీరుడు గిరిజన జాతికే కాదు యావత్తు భారత దేశానికే ఆదర్శప్రాయం అని,అటువంటి మహనీయున్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని సమాజంలో జరుగుతున్నా అన్యాయాలను ఎదురించే విధంగా, అవసరమైతే భారత దేశం (భారత మాత) కోసం ప్రాణత్యాగానికి సిద్దపడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేద్రమోదీ, అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి రోజు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో విగ్రహం కమిటీ అధ్యక్షులు అడ్వాకేట్ సుదర్శన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, శక్తి కేంద్ర ఇంచార్జి పల్నాటి కార్తీక్, హరీష్ రెడ్డి, ఆనంద్, పవన్ ముందడ, కృష్ణ, హరీష్, మురళి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి



అక్షరవిజేత,అశ్వారావుపేట :
అశ్వారావుపేట పట్టణంలోని స్థానిక రైతు వేదిక వద్ద ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రైతు భరోసా పై సూచనల సలహాల కార్యక్రమం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు చెన్నం శెట్టి సత్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మాట్లాడుతూ, గత ప్రభుత్వం భీడు భూములకు గుట్టలుకు అనేక వందల ఎకరాలు భూస్వాములకు రైతుబంధు అందించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు అశ్వరావుపేట పట్టణ రైతు మొగళ్ళపు చెన్నకేశవరావు మాట్లాడుతూ, రైతులందరికీ పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పిస్తే బాగుంటుందని రైతులకు 10 ఎకరాల లోపు సన్న చిన్న కారు రైతులకు ఇవ్వాలని అన్నారు అశ్వారావుపేట పట్టణ రైతులు మాట్లాడుతూ, సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి ,తుమ్మ రాంబాబు, జిజార్పు శ్రీరామ్ మూర్తి, వ్యవసాయ అధికారి ఏడి అఫ్జల్ బేగం, అశ్వారావుపేట మండల వ్యవసాయ అధికారి ఏవో నవీన్ కుమార్ మరియు వ్యవసాయ సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## జమలాపురం ఆరోగ్య ఉప కేంద్రానికి ఆక్సిజన్ సిలిండర్ కంద్రిక సోదరులు వితరణ




అక్షర విజేత ఎర్రుపాలెం:
ప్రజాసేవ చేయాలన్న ఆకాంక్ష తో పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జమలాపురం ఆరోగ్యం ఉప కేంద్రానికి రూ.15000 విలువగల ఆక్సిజన్ సిలిండర్, సీలింగ్ ఫ్యాన్ గురువారం ఎర్రుపాలెం మండల పరిధిలోని కంద్రిక గ్రామానికి చెందిన అన్నదమ్ములు సాములూరి సీతారామరాజు, కృష్ణార్జున రాజు,హెల్త్ అసిస్టెంట్ సాయి రెడ్డి ,ఎం.ఎల్ హెచ్పి కుమారికి వారి చేతుల మీదుగా వితరణగా అందజేశారు. వారి దాతృత్వానికి గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆంతోనమ్మ, ఆశ కార్యకర్తలు సునీత, పార్వతి,నాగమణి గ్రామస్తులు పాల్గొన్నారు

## వర్షితకు అభినందనలు తెలియజేసిన ఉపాధ్యాయ బృందం



అక్షర విజేత, మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గల జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్య అభ్యసించిన జే. వర్షితకు బాసర త్రిబుల్ ఐఐటీ లో సీటు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సంతోష్ కుమార్ తెలిపారు. బాసర త్రిబుల్ ఐఐటీ లో సీటు సాధించిన జె.వర్షిత అనే విద్యార్థిని, అతని తండ్రి సుధాకర్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు విద్యార్థిని కి సూచించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా అరిఫ్ అలీఖాన్



అక్షరవిజేత జగిత్యాల టౌన్

ఉమ్మడి జిల్లాలో 10 మంది సీఐలను బదిలీ చేస్తూ... మల్టీ జోన్ ఐజి జి. సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు... ఆరిఫ్అలీ ఖాన్ ను జగిత్యాలలో నియమించి..ఇక్కడ పనిచేస్తున్న కదిర నాగేశ్వరరావును మల్టీ జోన్ -1 ఐజి వద్ద రిపోర్ట్ చేయాలని ఆదేశించారు..ఆరిఫ్ అలీ ఖాన్ జగిత్యాల రూరల్ సీఐగా పనిచేశారు..

## ప్రభుత్వ ఆసుపత్రి ముందు ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేసేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

గురువారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ముందు గల ఉన్న రోడ్డు పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ఒకటే యూటర్న్ ఉండడంవల్ల అంబులెన్స్ కి మరియు ద్విచక్ర వాహనాలదారులకు ఇబ్బంది అవుతున్నందున ట్రాఫిక్ సమస్యను తలెత్తకుండా చూడాలని పోలీస్ వారికి చర్యలు తీసుకోవాలని మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అలాగే స్పీడ్ బ్రేకర్ మరియు ప్లాన్ తో బారిగేట్ వేయిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియా గారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత,సీఐ చంద్రశేఖర్ రెడ్డి,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,లక్ష్మీనారాయణ, పాత శివ కృష్ణమూర్తి, అంజల్ రెడ్డి, చాట్ల వంశీకృష్ణ, కోయల్కర్ కన్నయ్య, మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రాల చెరువు అభివృద్ధిని పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం



మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలోని మంత్రాల చెరువును ఆకస్మిఖంగా తనికీ చేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రరెడ్డి,ఈ సందర్భంగా మంత్రాల చెరువును సుందరీకరించటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అందులో భాగంగా నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయటం,కట్ట వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పచ్చ గడ్డితో సుందరీకరించాలని,వాకింగ్ కి వచ్చే వాకర్స్ కూర్చోవడానికి అనువైన బెంచీలను ఏర్పాటు చేయుట మరియు బతుకమ్మ ఘాట్ మెట్లకి రంగులు వేయడం మరియు కట్ట పొడువునా ఉన్నటువంటి వాకింగ్ ట్రాక్ వెంబడి మంచి ఆహ్లాదాన్ని పంచె చెట్లను ఏర్పాటు చేయాలని మరియు చెరువులో మురుగు నీరు చేరకుండా అవసరమైన చర్యలు చెప్పట్టాలని అధికారులను ఆదేశించినారు.ఈ సందర్భంగా వారి వెంట ఉన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి,మీర్ పేట్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భుపేష్ గౌడ్,నాయకులు సిద్ధాల పద్మ అంజయ్య,బోయపల్లి శేకర్ రెడ్డి,,నియోజకవర్గ మహిళా ఉప అధ్యక్షురాలు విజయలక్ష్మి, నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ చంద్రశేకర్,డి.ఈ.ఈ వెంకన్న,ఏ.ఈ.ఈ శ్రీనివాసులు,యఫ్.ఆర్.ఒ శ్రీ సుదీర్, కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ రక్షణ కోసం నడుం బిగిస్తున్న బిచ్కుంద న్యాయవాదులు...

## మంజీరా నదిలో ఇసుక త్రవ్వకాల్లో అరికట్టడానికి జూలై 5న ధర్నా, రాస్తారోకో





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

పర్యావరణానికి ముప్పు తీసుకొస్తున్న మంజీరా నదిలో జరుగుతున్న ఇసుక త్రవ్వకాలపై సంబంధిత శాఖ అధికారులు, కొంతమంది పాలకులు పెద్ద ఎత్తున ముడుపులు అందుకుని అక్రమ ఇసుక దందాకు సహకరించడంతో, అడ్డు వచ్చిన వారి పోలీసులతో బెదిరింపులకు పాల్పడడం, అంతేకాకుండా ఖనజ అభివృద్ధి సంస్థ జనరల్ మేజర్ ఇసుక క్వారీలకు వెళ్లిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి బెదిరింపులకు పాల్పడడంతో బాన్సువాడ, జూకల్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటి పోతుంటే.. పాలకులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు నెల నెల పెద్ద ఎత్తున ముడుపులు అందుకుంటూ ఇసుక దందాకు సహకరిస్తున్నారు . అంతేకాకుండా కొన్ని మీడియా, ప్రింట్ మీడియా సంబంధించిన విలేకరులు నెల నెల మామూలు అందుకుంటూ అక్రమ ఇసుక దందాకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. ఒకవైపు రైతులు ముందుకు వస్తే వారిపై అక్రమ కేసులు పెట్టడం వల్ల ఇసుక మాఫియాకు భయపడి ముందుకు రాలేకపోతున్నారు, గత ఐదేళ్లుగా గతంలో గులాబీ పాలకులు, ప్రస్తుతం కాంగ్రెస్ పాలకులు ఇసుక అక్రమ దందాకు పాల్పడుతున్నారు. పర్యావరణకు ముప్పు తీసుకొస్తున్న మంజీరా నదిలో ఇసుక తవ్వకాలను అడ్డుకట్టు వేయడానికి బిచ్కుంద న్యాయవాదులు నడుం బిగించారు. ఇసుక త్రవ్వకాల వల్ల జరుగుతున్న అనర్థాలను ఆలోచించి, భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా న్యాయవాదులు నడుం బిగించారు. ఈనెల 5న బిచ్కుందలో అక్రమ ఇసుక దందా అడ్డుకోవడానికి ధర్నా, రాస్తారోకో చేయడానికి ముందుకు వస్తున్నారు . ఏకంగా న్యాయస్థానంలో ఉండి నల్ల కోర్టు వేసుకొని వాదించే న్యాయవాదులే ఇసుక అడ్డుకోవడానికి నడు బిగించడం ఇది ఎంతో శుభ సూచకం..

**గ్రీన్ ట్రిబ్యునల్ ఏం చెపుతుంది?**

పర్యావరణకు ముప్పు కలిగించే దేనినైనా జోలికి వెళ్లకూడదంటూ గ్రీన్ ట్రిబ్యునల్ చెబుతుంది. ముఖ్యంగా వాల్టా చట్టం సక్రమంగా జరిగే విధంగా చూడాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది . కానీ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలను తుంగలో తొక్కి ఐదేళ్లుగా బీర్కూర్ మంజీరా నదిలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంది. నీళ్లు, భూమి, చెట్లు కాపాడడానికి ఏర్పాటుచేసిన వాల్టా చట్టంకు చుట్టంగా మార్చుకొని గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలు పాతర వేస్తున్నారు . న్యాయవాదుల ఆందోళనతో మంజీరా నదిలో ఇసుక తవ్వకాలు ఆగిపోతాయా?

# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు: జిల్లా ఎస్పీ

అక్షర విజేత గద్వాల్ బ్యూరో

సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలి%శీ%చి చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యతా మన అందరి పై ఉందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పిలుపునిచ్చారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు 'ఆపరేషన్ ముస్కాన్ 10వ సమన్వయ సమావేశం' నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను, స్కూల్స్ డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించడం మరియు భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10' పనితీరుపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..బాలకార్మిక వ్యవస్థ %ఉ% వెట్టి చాకిరి నుండి చిన్నారులకు విముక్తి కల్గించి వారి జీవితాలలో వెలుగులు నింపడం మనందరి బాధ్యత అని తెలిపారు.సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టిచాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని,





ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిదిలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నామని, తల్లి తండ్రులు తమ పిల్లలను స్కూల్ కు పంపకుండా పత్తి పొలాలలో పనులు చేయించడం వల్ల వాళ్ల బంగారు భవిష్యత్ ను వారే నియత్రించినట్లు అవుతుందని ఆ విషయన్ని తల్లీ దండ్రులు గమనించాలని కోరారు . బాలికల మిస్సింగ్ కేసులు జరిగితే పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టి చేదించడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా లో చిన్నారుల కోసం పని చేసే వివిధ శాఖల అధికారులు కూడా తరచూ పాఠశాలలు, కళాశాలలు సందర్శించి బాల్య వివాహాలు, ఎలో ప్మెంట్, స్కూల్ డ్రాప్ ఔట్ జరగడం వల్ల కలిగే నష్టల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్కూల్ డ్రాప్ ఔట్ అయిన చిన్నారుల తల్లీ దండ్రులకు కౌన్సిలింగ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వివిధ శాఖలు "ఆపరేషన్ ముస్కాన్-10" ద్వారా నిరాశ్రయులైన పిల్లలను మరియు భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలు మరియు బాలకార్మికులను బలవంతంగా రక్షించడం మరియు పునరావాసం కల్పించడం లక్ష్యంగా 1 జూలై 2024 నుండి 31 జూలై 2024 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఇందుకోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీసు కానిస్టేబుల్‌లు ఉండేలా (ఒక మహిళా పోలీసు హెడ్ కానిస్టేబుల్‌తో సహా) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని , చిన్నారుల కోసం పని చేసే వివిధ శాఖల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పని చేసి అనాథ పిల్లలను చేరదియడం తో పాటు వెట్టి చాకిరి నుండీ విముక్తి కల్పించాలని అన్నారు . చిన్నారుల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వా శాఖల తో పాటు తల్లీ దండ్రులకు, బాధ్యతా గల ప్రతి పౌరుని కి ఉందన్న విషయన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు.అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్స్ ను జిల్లా ఎస్పీ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ సహదేవుడు, సభ్యులు జయబారతి , సైలజ, జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ అధికారి మహేశ్ కుమార్ , ముష్కాన్ టీమ్ ఇంచార్జి ఎస్సై కేశవ రావు, పోలీస్ సిబ్బంది డి.ఇ.ఓ ఆఫీస్ అధికారి వేంకటేశ్వర రావు, వైద్య శాఖ అధికారి రాజు, ఆర్డీవో ఆఫీస్ ఏ.ఓ విజయ్ కుమార్, డీసీపీఓ నరసింహ, పలుఎన్ జీఓ సంఘాల అధికారులు పాల్గొన్నారు.

# పిసిఎస్ డైరెక్టర్ పోల్కం బాలయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

## ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహ దాత పోల్కం కిష్టయ్య





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల కేంద్రం తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య,విగ్రహావిష్కరణ చేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడు దొడ్డి కొమరయ్య, పోరాటం.యవత తెలంగాణ ప్రజలలు మరువలేనిది,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల.చంద్రశేఖర్ రావు, దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతి, కార్యక్రమాలు అధికారిక లాంఛనాలతో జరిపారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పెద్ద కురుమ ఆశన్నగారిబాలయ్య, పోల్కం రవీందర్, పెద్ద కురుమ సెల్వాజి, దుడ్డు కృష్ణ ,కురుమ సంఘం అధ్యక్షులు, మీదింటి యాదయ్య, ఉపాధ్యక్షులు, జొరల శ్రీశైలం, అంబయ్య యాదవ్,మిద్దింటి బాలరాజ్, మీదింటి సురేష్, పోల్కం మల్లయ్య, ఒగ్గు శంకర్, ఒగ్గు శ్రీశైలం, జోల రమేష్, శ్రీశైలం, మహేందర్ ప్రాభాకర్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుర్మసంగం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజేత
శుక్రవారం జూలై 5,2024
హైదరాబాద్


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION




## అవార్డు గ్రహీతలను సన్మానించిన కళాకారుల సంఘం నాయకులు



అక్షర విజేత: చిగురుమామిడి
చిగురుమామిడి మండలం లోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన చందబోయిన పరశురాములు, చిగురుమామిడి గ్రామానికి చెందిన కుతాడి కొమురయ్య లకు తెలుగు వెలుగు సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ నంది అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కళాకారులు సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారుమండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉందనీ ఇలాగే మరెన్నో అవార్డులు పురస్కారాలు పొంది మండలానికి గొప్ప పేరును తేవాలని కోరారు ఇరువురికి చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కళాకారులు మల్లం బాలయ్య, నిలిగొండ కిషన్, మల్లం శ్రీనివాస్, పోలోజు కుమారస్వామి, వడ్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి




అక్షర విజేత, మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల కేంద్రమైన గ్రామానికి చెందిన ఎన్. రాజారెడ్డి అనే వ్యక్తి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో కుటుంబ సభ్యులు చేర్పించినట్లు తెలిపారు. కిడ్నీ సంబంధిత వ్యాధికి డబ్బులు అధికంగా అవసరం కావడంతో, కిడ్నీ తో బాధపడుతున్న ఎన్. రాజారెడ్డి కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు, నిరంతర ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని ప్రజానీల భవనంలో సందర్శించి తమ సమస్యను విన్నవించుకున్నారు. దీంతో ప్రజా సేవకులు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 1,10,000 రూపాయల ఎల్.ఓ.సి ని రాజారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ఓసి అందజేసి ఆదుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, ఎల్.ఓ.సి కి కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## అల్లూరి ని స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలి - మేయర్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఆంగ్లేయులకు వ్యతిరేకంగా, ప్రజలకు విముక్తి కోసం విప్లవ వీరుడు, మన్యం దోర అల్లూరి సీత రామరాజు ఎన్నో పోరాటాలు చేసారని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సమాజాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి మత్తు ప్రదర్థలపై పోరాటం చేయలని నగర మేయర్ దండూ నీతూ కిరణ్ అన్నారు. అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా గురువారం నగరంలోని కోటగల్లిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ధర్మపురి, నాయకులు సుదర్శన్, రాజేశ్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల ఆలయం హుండీల లెక్కింపు



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల దేవస్థానం గురువారం నిర్వహించినహుండీల లెక్కింపు ద్వారా రూ.3,98,34,583 /-లు నగదు రాబడిగా లభించింది. ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో అనగా జూన్ 6 నుంచి జులై 3 వరకు సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 148 గ్రాముల బంగారం, 6 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 835 %-% యుఎస్ఏ డాలర్లు, 30- యూరోలు, 2- ఓమన్ రియాల్స్, 2- కత్తార్ రియాల్స్, 105 %-% కెనడా డాలర్లు, 2 సింగపూర్ డాలర్లు, 35 ఆస్ట్రేలియా డాలర్లు, 55 - యూ.ఏ.ఈ దిర్హమ్సు. 20 %-% సౌది అరేబియా రియాల్స్ 106 - మలేషియా రింగిట్స్, 80 థాయిలాండ్ బాట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రవణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సన్మానించిన ఉపాధ్యాయ బృందం




అక్షర విజేత. మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి.అంజలి అనే విద్యార్థిని ప్రతిభ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. ప్రభాకర్ తెలిపారు. గత డిసెంబర్ నెలలో నిర్వహించిన ఎన్ ఎం ఎస్ ప్రతిభ స్కాలర్షిప్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం వల్ల ప్రతిభా స్కాలర్షిప్ కు జి .అంజలి అనే విద్యార్థి ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభస్కాలర్షిప్ కు ఎంపికైన జి. అంజలి అనే విద్యార్థినిని మోర్తాడ్ మండల ఎంఈఓ ఆంధ్రయ్యా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. ప్రభాకర్, మహిళా ఉపాధ్యాయునిరాలు బండి చింటూ, ఉపాధ్యాయుల బృందం, సిఆర్పిలు విద్యార్థిని ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిభా స్కాలర్షిప్ కింద ప్రతి సంవత్సరం 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి 12,000 స్కాలర్షిప్ వస్తుందన్నారు. మరింత ఉన్నత స్థాయికి చేరాలని వారు కోరారు.

## గిరిజన జీవన చిత్రణ అంశం పై డాక్టరేట్ పట్టా కవి ఉపాధ్యాయులు రామచందర్ శేరి అప్పారెడ్డిపల్లి



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు,కవి మల్లెకేడి రామచందర్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మహాశ్వేతాదేవి-కేశవరెడ్డి నవలల్లో 'గిరిజన జీవన చిత్రణ'అనే అంశంపై డాక్టర్ కె చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం గురువారం డాక్టరేట్ పట్టాను ప్రకటించింది.ఈ సందర్భంగా డాక్టర్ బి. రాజరత్నం,ప్రొఫెసర్ సి కాసిం.డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి,డాక్టర్ సిల్మా నాయక్,డాక్టర్ చంద్రశేఖర్ రావు,డాక్టర్ జగన్నాథ రావు,డాక్టర్ బండారి ప్రేమ కుమార్ అభినందించారు. అదేవిధంగా చారకొండ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు ,ఉపాధ్యాయులు,బంధుమిత్రులు అభినందించారు.పరిశోధనలో నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ,అభినందించిన అందరికీ రామచందర్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి



అక్షర విజేత, మోర్తాడ్ : జనతా దళ్ వ్యవస్థాపకులు డాక్టర్ ముఖర్జీ జయంతి వేడుకలను పురస్కరించుకొని, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి గ్రామంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలన్న, పిలుపుమేరకు నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ లో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మల్కన గారి మోహన్ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయం వద్ద మొక్కలు నాటారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భావి భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గురువారం రోజు బాల్కొండ మండలంలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే రేపు బాల్కొండ కేంద్రం తోపాటు, అన్ని గ్రామాలలో మొక్కలు నాటడం జరుగుతుందని, ఎల్లుండి ప్రతి బూతులో అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. అంతేకాకుండా మొక్కలను నాటడమే కాకుండా పెంచి పెరిగేలా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ ,బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్, ప్రధాన కార్యదర్శి మీసాల చందు,మండల కార్యదర్శిలు భూసం సత్యనారాయణ, జమిలిగిరి సాయికిరణ్, నాగంపేట్ మాజీ ఎంపిటిసి ముత్యంరెడ్డి, అధ్యక్షులు రామ్ కిషన్, మగ్గిడి లింగన్న, నర్సయ్య, బిజెపి సీనియర్ నాయకులు గంగా సాయన్న, రమేష్, చంటి నరేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి, ఎంపిటిసి లకు సన్మానం





అక్షర విజేత, నిజామాబాద్ సిటి :
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మధురిమ ఆధ్వర్యంలో ఎంపిపి అనుషా ప్రేమ్ దాస్ తో పాటు జెడ్పిటిసి సుమలత గంగారెడ్డి, ఎంపిటిసిలు నీరజా స్వామి, శాంతమ్మ, అమని, శైలజా, సుధీర్, గంగాధర్ లకు వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి అనుషా, జెడ్పిటిసి సుమలత లు మాట్లాడుతూ తమ ఐదేళ్ల కాలంలో ఆయా గ్రామలను అభివృద్ధి చేశామని, తమ పదవి కాలం పూర్తి సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, పంచాయితీ ప్రధాన కార్యదర్శులు, అగ్రికల్చర్ ఎఈ లు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మీదట గోడౌన్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 5,2024
హైదరాబాద్

### విద్యార్థిని దీక్ష సంస్కార్ బాసర త్రిబుల్ ఐటీకి ఎంపిక. విద్యార్థిని అభినందించిన పాఠశాల యాజమాన్యం.



అక్షర విజేత. రామాయంపేట
మెదక్ జిల్లా రామాయం పేట పట్టణంలోని స్థానిక వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి చదివిన దీక్ష సంస్కార్,అనే విద్యార్థి ని, బాసర త్రిబుల్ ఐటీ కి. ఎంపిక య్యారు.ఈ సంద ర్భంగా వివేకానంద విద్యా లయం ప్రిన్సిపల్ ఏ. రామ్ కుమార్ అభినందించారు అనంతరం మాట్లాడుతూ ఇలాంటి విజయాలు.మరి ఎన్నో సాధించాలని, హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయ సిబ్బంది రాంప్రసాద్ రవికాంత్ శేఖర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

### మండల్ పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్ దయానంద్.,



అక్షర విజేత నసురుల్లాబాద్
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన దయానంద్ ఎంపీడీవో నీలావతి పూలమాలతో స్వాగతం పలికారు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మండల్ స్పెషల్ ఆఫీసర్ దయానంద్ వెల్లడించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి ఎంపీ ఓ రాము సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ బిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన వి గోద్యా సంస్థలు బంద్ విజయవంతం



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ బిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సదాశివ నగర్ మండలం ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాల ను బంద్ చేయడం జరిగింది ఈ సందర్భంగా బిడిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నీట్ కౌన్సిలింగ్ జరిపే నిర్ణయని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ అమ్ముకోవడం పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం సిగ్గుచేటు..24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటుంది.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల పై నమ్మకం లేకుండా పోతుంది.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అమ్ముకోవడం పై సాక్ష్యాలు ఉన్న నిజమని తేలిన నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా.? ఉన్నాడని బీడీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు
6 వ తేదీ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని మొండిగా వ్యవహరిస్తుంది%ఔ%?ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి.అలాగే కేంద్ర ప్రభుత్వం %చీూా% సంస్థ ను వెంటనే రద్దు.చేయాలి..24లక్షల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు నాయ్యం చేయాలి..ఇప్పటికే అనేక తరహాలో మేము నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ బంద్ స్వచ్ఛతంగా చేపట్టడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే బిజెపి ఎమ్మెల్యేల. ఎంపీలఇండ్లను ముట్టడిస్తాం ప్రధానమంత్రి వెంటనే స్పందించాలి లేదంటే మరింత ఉధృతం చేస్తాము... కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ జిల్లా నాయకులు గైని శ్రీకాంత్ మండల నాయకులు స్వాతి

# విద్యాసంస్థల బంద్ విజయవంతం
# దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి**

**నెట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి**

**దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలి**

**ప్రైవేట్,కార్పోరేట్ ఫీజులను నియంత్రణ చేయాలి**

**నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి.**




అక్షరవిజేత బయ్యారం
విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ పిలుపులో భాగంగా గురువారం బయ్యారం మండల కేంద్రంలోని పిడిఎస్యు ఆధ్వర్యంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు బంద్ విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.....కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి24లక్షల మంది జీవితాలతో ఎన్టిఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు.మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు.నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజి పై సుప్రీంకోర్టు జడ్జి తో సమగ్ర విచారణ జరిపించి,బాద్యులను కఠినంగా శిక్షించాలని భాధ్యత వహిస్తూ ఎన్టిఏ సంస్థను తక్షిణమే రద్దు చేసి నైతికంగా దేశ ప్రధాని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్,ప్రసాద్,అఖిల్,హేమంత్,జైపాల్,సతీష్,సంతోష్,ప్రశాంత్,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## మెట్లభావి(కోనేరు )పనులను పరిశీలన
## మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
## మెట్ల బావి సాధ్యమైనంత త్వరగా సందర్శకులకు అందుబాటులో తీసుకురావాలి ఎమ్మెల్యే



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల కేంద్రంలో ప్రాచీన కట్టడం మెట్లభావి(కోనేరు)శిథిలావస్థకు చేరిన విషయం తెలుసుకున్న సబితమ్మ ఇలాంటి కట్టడాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో. ప్రత్యేక చొరవ తీసుకుని గత ప్రభుత్వం నుండి దాదాపు కోటి రూపాయలు మంజూరు చేయించి పునర్నిమిస్తున్న పనులనులు తుదిదశకు చేరడంతో. అక్కడక్కడ మిగిలిపోయిన ప్యాచ్ వర్కులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి చిన్న వర్క్ కూడా కనిపించకూడదని అధికారులను ఆదేశించారు,మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,మెట్లభావిని సాధ్యమైనంత త్వరగా సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు,కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్యముదిరాజ్, పూతర్ల అంబయ్య యాదవ్,మునగపాటి నవీన్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, సన్నగంటి సంజీవ, మాదిగూడెం మహేందర్,పిఎసిఎస్ డైరెక్టర్లు , పోల్కం బాలయ్య,సయ్యద్ ఆదిల్ అలీ,కడమోని ప్రభాకర్, ఎంపి సమీర్, దోమ శ్రీనివాస్ రెడ్డి,మోతిలాల్ నాయక్,కటికల మహేందర్,,లింగం,రాజు,మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బలగేరాలో ప్రైవేటు ఆసుపత్రి సీజ్.

అక్షర విజేత గట్టు మండలం
గట్టు మండలం ,గట్టు గ్రామం, బలిగెర గ్రామం , మాచర్ల గ్రామం లోని ఆర్ఎంపీలు నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు....ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ శశికళ మరియు ఉప- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్కే సిద్దప్ప మరియు మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి ప్రవంతి మరియు కె. మధుసూదన్ రెడ్డి బల్గేరా గ్రామంలో ఎస్ .కేశవ నాయుడు , అన్ రిజిస్టర్ ప్రాక్టీషనర్, “సాక్షి పాలి క్లినిక్ “ అనే పేరుతో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 మరియు రూల్స్-2011 ప్రకారం ఎటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోకుండా “ సాక్షి పాలి క్లినిక్” నిర్వహిస్తున్నారు..ఈ పాలి క్లినిక్ లో ఆక్సిజన్ సిలిండర్లు ( ఆక్సిజన్ శాతాన్ని కొలిచే మిషన్) మిషన్ , 5 బెడ్స్, ఐ వి స్టాండ్స్, అధిక మొత్తంలో మెడిసిన్స్ (మినీ ఫార్మసీ) ప్రవేట్ హాస్పిటల్స్ కు రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ప్రైవేటు ల్యాబ్స్ కు ప్రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ఉండడము, ఈ వ్యక్తికి అల్లోపతి ప్రాక్టీస్ చేసేందుకు ఎటువంటి అర్హత లేనందువల్ల మరియు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా””” సాక్షి పాలి క్లినిక్””” నిర్వహిస్తున్నందువల్ల, జిల్లా అధికారులు ఈ క్లినిక్ ని మూసివేయడం జరిగింది...అదేవిధంగా, బల్గేరా గ్రామంలో ‘నర్సింలు’ నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రంలో అధిక మొత్తంలో యాంటీబయాటిక్స్ పెయిన్ కిల్లర్స్ , ఇంజక్షన్స్ , సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్, నేబలైజర్, అధిక మొత్తంలో మెడిసిన్స్ ఉన్నందువల్ల ,ఈ మెడిసిన్స్ని సీజ్ చేయడం జరిగింది. ఇకపై ప్రథమ చికిత్స ప్రకారం చికిత్సలు నిర్వహించకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందించినట్లయితే క్రిమినల్ కేస్ బుక్ చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు ఆదేశించారు.గట్టు గ్రామంలో రాఘవేంద్ర గుప్తా,అనే వ్యక్తి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు, ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో వాడిన సిరంజిలు సూదులు, కాటన్, గ్లూకోజ్ బాటిళ్లు, వైల్స్,




అంపుల్స్, అన్ని ఒకటే బాక్స్ లో వేయడం జరిగింది వీటిని అన్నిటిని బయో మెడికల్ వేస్టేజ్ ప్రకారము డిస్కార్డు చేయవలసిందిగా జిల్లా అధికారులు ఆదేశించడం జరిగింది లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారము చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు.

# జూనియర్ కాలేజీ కొరకు ఎంపీ. డీకే. అరుణ కు వినతి పత్రం..

అక్షర విజేత జడ్చర్ల..
పాలమూరు జిల్లా కేంద్రం అన్నపూర్ణ గార్డెన్ లో జరగబోయే అభినందన సభకు వెళ్లే మార్గంలో రాజపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో ఎంపీ గా గెలుపొందిన తరువాత మొదటి సారిగారిగా రాజాపూర్ మండలానికి విచ్చేసిన ఎంపీ.డీకే అరుణమ్మకు రాజపూర్ బిజెపి నాయకులు ఏబీవీపీ నాయకులు ఘూనా స్వాగతం పలికారు. రాజపూర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కోసం డీకే అరుణమ్మ కి బిజెపి నాయకులు ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎంపీ సానుకూలంగా



స్పందించి మాట్లాడుతూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి మీ మండలానికి కచ్చితంగా వచ్చే విధంగా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. గతంలో కూడా జూనియర్ కాలేజీ గురించి ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్ బాలా త్రిపుర సుందరి, బిజెపి మండల అధ్యక్షులు కావాలి రామకృష్ణ,ఏబీవిపి నాయకులు, బిజెపి మండల అధ్యక్షులు కావాలి రామకృష్ణ,ఏబీవిపి నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూలై 5,2024

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు



అక్షర విజేత అశ్వారావుపేట
అశ్వారావుపేట మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రింగ్ రోడ్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్లో పేషెంట్లకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ ప్రకాష్ రావు.తాడేపల్లి రవి. నాగబాబు నాయుడు.ఈనాడు పత్రిక సీనియర్ రిపోర్టర్ రామారావు. చిన్నంశెట్టి సత్యనారాయణ. కోర్శిక రామకృష్ణ. బండారు చందు. పసుపులేటి పని. దాసరి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ యువశక్తి ట్రస్ట్ సమావేశం

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురంభిం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని హెచ్ టిసి హోటల్ లో గురువారం సిర్పూర్ పేపర్ మిల్ భారతీయ యువశక్తి ట్రస్ట్ వారు మెంటర్ కమిటీఫార్మేషన్ పోగ్రాం నిర్వహించారు. నిరుద్యోగ యువతీ యువకులకు బిజినెస్ కి సంబంధించి ట్రేనింగి ఉపాధి కల్పించే కార్యక్తమాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ సభ్యులు సజీ వర్గీస్, ప్రబిల్ నిమ్మ, ప్రణల్తల్లాస్, లక్ష్మి నరసింహ ఈర్ల సునీల్, ఎం. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా జయంతి సందర్భంగా విగ్రహానికి ఘన నివాళులు



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం స్థానిక వై ఆర్ సి క్వార్టర్స్ వద్ద ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి వేడుకలను రంగా యూత్ సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా అలుపెరుగని పోరాట యోధుడని,కాపు జాతి ముద్దుబిడ్డ గర్వించదగ్గ వ్యక్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఘట్టం వెంకటరమణ,అడపా శేసగిరి రావు,రెడ్డి లోవరాజు,గూడపాటి శేఖర్,వడ్డాది శివకృష్ణ, తిక్కిశెట్టి స్వామి కమల్,భాదం ఆనంద్ కుమార్,అడపా దుర్గారావు, రాజబోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా నివాళులు



అక్షర విజేత నంగునూర్:-
నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద నంగునూరు మండల కురుమ సంఘం అధ్యక్షులు బెదురు తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య%అ% 78 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బెదురు తిరుపతి, కురుమ సంఘం సభ్యులు నకిర్త ఎల్లయ్య, నకిర్త రాజమల్లు, కొలుపుల ఆంజనేయులు, బెదురు నర్సింలు, కొన్నే సంపత్, బెదురు కైలాస్, కడవ అజయ్, ఎట్ల రాజు, బెదురు వర్షిత్ తదితరులు అధ్యక్షులు బెదురు తిరుపతి, కురుమ సంఘం సభ్యులు నకిర్త ఎల్లయ్య, నకిర్త రాజమల్లు, కొలుపుల ఆంజనేయులు, బెదురు నర్సింలు, కొన్నే సంపత్, బెదురు కైలాస్, కడవ అజయ్, ఎట్ల రాజు, బెదురు వర్షిత్ తదితరులు పాల్గొన్నారు

## అన్ని శాఖల సమన్వయంతో అటవీ సంపదను కాపాడుకోవాలి

### జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జిల్లా లో అన్ని శాఖల సమన్వయంతో అటవీ సంపదను కాపాడుకోవాలని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్ కుమార్ అన్నారు.గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ అంశాలపై జిల్లా,మండల స్థాయి అధికారులు , ఏం పి డి ఓ లు, తహసిల్దర్లతో తో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో మాట్లాడుతూ వనమహొత్సవం కార్యక్రమంలో జిల్లాలో ఈ సంవత్సరం 40 లక్షల48 వేల టార్గెట్ ప్రకారం మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా అటవీ భూములు అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదని, ఎక్కడైనా అన్యాక్రాంతం అవుతున్నట్లు దృష్టికి వస్తే తక్షణమే పోలీసు, రెవెన్యూ దృష్టికి తీసుకురావాలని, కొత్త గా అన్యాక్రాంతం పై కఠినంగా వ్యవహరించాలని, ఎఫ్ఆర్వోలు వారి పరిధిలో అటవీ భూముల సరిహద్దులను ఏర్పాటు చేయాలని ,ఆటవి భూముల పరిరక్షణలో అందరు కలిసి పని చేయాలనీ తెలిపారువనమహొత్సవం కింద నాటిన ప్రతి మొక్క బతకాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని, అన్ని ప్రభుత్వ సంస్థలు, రహదారులకు. ఇరువైపులా తప్పనిసరిగా మొక్కలు నాటాలని, ఏ కార్యాలయం, రహదారి మొక్కలు నాటకుండా వదలకూడదని, గుంతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా స్థాయి కార్యక్రమం తో పాటు, నియోజకవర్గాలలో మొక్కలు నాటేందుకు సంసిద్ధంగా ఉండాలని, సంబంధిత శాసనసభ్యులను మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించాలని ,జిల్లా అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లా అటవీ శాకాదికారి మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడేందుకు పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారామంధించాలని అన్నారు. పి పి టి ద్వార అటవీశాఖ చేసే పనులపై వివరించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్ పి రవీందర్ రెడ్డి ,అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , డి అర డి ఏ శ్రీనివాస్, డి పి ఓ జయసుధ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ చేస్తున్న ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు షేక్. వసీం పాషా




అక్షర విజేత చంద్రుగొండ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో ఎన్ యు ఎస్ ఐ మండల అధ్యక్షులుమాట్లాడుతూ, ఈ నెల 6 వ తేదీ నీట్ కౌన్సిలింగ్ జరిపే నిర్ణయని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ అమ్ముకోవడం పై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణం.24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటుంది.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల పై నమ్మకం లేకుండా పోతుంది.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అమ్ముకోవడం పై సాక్ష్యాలు ఉన్న నిజమని తేలిన ఎందుకు మౌనంగా ఉంటుంది.ఎందుకు 6 వ తేదీ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని మొండిగా వ్యవహరిస్తుంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్ళి నిర్వహించాలి.అలాగే కేంద్ర ప్రభుత్వం ఎన్ టి ఏ సంస్థ ను వెంటనే రద్దు చేయాలి.24లక్షల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు నాయ్యం చేయాలి.ఇప్పటికే అనేక తరహాలో మేము నిరసన వ్యక్తం చేశాము.తెలంగాణ రాష్ట్రం నుండి కూడా 70 వేలకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అపాయింట్మెంట్ అడిగిన స్పందించకపోవడం తో ఆయన ఇంటిని ముట్టడించాము.తెలంగాణ లో ఉన్న 8 మంది బీజేపీ ఎంపీల ఇండ్లను ముట్టడించము.స్టూడెంట్ మార్చ్ నిర్వహించాము, సిగ్నిచర్ కాంపెయిన్ చేశాము,ఢిల్లీ లో పార్లమెంట్ ముట్టడి చేశాము.రాష్ట్ర వ్యాప్తంగా మోదీ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేశాము.గవర్నర్ కి నీట్ విద్యార్థుల పక్షాన రిప్రెసెంటేషన్ ఇవ్వడానికి అప్పోయింట్మెంట్ కోరితే ఇవ్వలేదు.దీంతో రాజ్ భవన్ ముట్టడి చేశాము.ఈ నెల 4వ తేదీ భారత్ బంద్ కి అన్ని పక్షాలు కలిసి పిలుపునిచ్చాయి.ఇందులో భాగంగా తెలంగాణ లోకూడా అన్ని విద్యార్థి సంఘాల అధ్వర్యంలో బంద్ ను సక్సెస్ చేస్తాము.విద్యా సంస్థలు అన్ని కేజీ టూ పీజీ వరకు సహకరించాలి.నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది తరుపున అందరూ నిలవాలి.కొత్త చట్టాలను తీసుకుని రావడం కాదు వాటిని సమర్ధవంతంగా అమలు చేయాలి.కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరం వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



అక్షర విజేత సిద్దిపేట
గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆయా జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా అటవీ శాఖ అధికారి కే. శ్రీనివాస్ ఆయా శాఖల అధికారులకు ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటే ప్రక్రియ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా మొత్తం 21 లక్షల 62 వేయుల 700 మొక్కలను వన మహోత్సవ కార్యక్రమంలో నాటేందుకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలన్నారు. ప్రతి శాఖ వారు మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పకుండా పూర్తి చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల హాస్టల్లో పిల్లలతో మొక్కలు నాటించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి సరోజ కి తెలిపారు. ఏ ఏం సి గోడౌన్లలో ప్రహరీ గోడ చుట్టూ మొక్కలు నాటాలి. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు కెనాల్లకు ఇరు ప్రక్కల కెనాల్ కు ఎలాంటి డ్యామేజ్ కాకుండా ఉండే మొక్కలు నాటాలని ఇరిగేషన్ శాఖ వారికి సూచించారు. ఈ కార్యక్రమాన్ని రేపటి నుండే ప్రారంభించడం జరుగుతుందని జిల్లాలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.
ఆయా శాఖల అధికారులు ఫారెస్ట్, మున్సిపల్, గ్రామీణ అభివృద్ధి శాఖ వారి నర్సరీల నుండి పొడవాటి మొక్కలు ఎంచుకున్న ప్రాంతాలకు తీసుకెళ్లి మొక్కలు నాటించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్సైజ్ శాఖ వారు హెచ్ఎండిఏ నర్సరీల నుండి మొక్కలు తీసుకోవాలని తెలిపారు. అలాగే జిల్లాలో అక్బర్ పేట్- భూంపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఎన్ఎచ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన ప్రదేశాల్లో ఏపుగా పెరిగిన మొక్కలను నాటించాలని డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యకు తెలిపారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్ సైతం ఆకర్షించే విధంగా పచ్చదనం పరిమళించేలా మొక్కలను ఎంచుకొని నాటాలని సూచించారు. పది రోజుల్లోగా మీకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తిచేసి టీజీ ఎఫ్ఎంఎస్ సైట్ లో మొక్కలు నాటిన ప్రదేశం, మొక్క వివరాలను అప్లోడ్ చేయాలి. అందరూ అధికారులు మీరు ఎంచుకున్న గ్రామాలలో మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు అందరూ కలిసి ఈ వన మహోత్సవ యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్, పంచాయతీ అధికారి దేవకీదేవి, పశుసంవర్ధక శాఖ శాఖ అధికారి జగన్నాథ్ రెడ్డి, వ్యవసాయ అధికారి మహేష్, ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, జడ్పీ సీఈవో రమేష్ మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మొదటి సంవత్సరంలో విద్యార్థులు చేరిన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి ఆయనకు వివరించారు. కళాశాలలో మెరుగైన ఫలితాలు రావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు .కళాశాలలో ఆశించిన స్థాయిలో అడ్మిషన్లు రావడం పట్ల ఆయన ప్రిన్సిపాల్ ను అభినందించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యపుస్తకాలు అందజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఉన్న వాళ్ళ సమస్యలను ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి కళాశాలలో ఉన్న వాళ్ళ సమస్యలను ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అధికారి దృష్టికి తీసుకువచ్చారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉన్నారు. అధికారి దృష్టికి తీసుకువచ్చారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

విజేత
శుక్రవారం జూలై 5,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం



SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# ఖాకిలా గాలానికి చిక్కిన కైరం కొండ

**మంత్రి చొరువతో అలర్ట్ అయినా పోలీస్ యంత్రాంగం...?**

**.ఊపిరి పిలుచుకున్న పేద,మధ్య తరగతి బాధితులు....!**

**.బాధితులకు న్యాయం జరిగేనా..?**



అక్షరవిజేత బయ్యారం
బయ్యారం మండలంలో కోట్ల రూపాయలు అప్పు చేసి గుట్టుచప్పుడు కాకుండా ఊరొదిలి వెళ్లిన కైరంకొండ గణేష్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడనే వార్తలు వినిపిస్తున్నాయి.అయినప్పటికీ ఈ విషయం పై పోలీసులు ఎలాంటి సమాచారం అందించకపోవడం గమనార్హం.దాదాపు200మంది బాధితులు గణేష్ భారీన పడడంతో మండల కేంద్రమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా ఉలిక్కిపడినట్లయింది.కాగా ఇటీవల బాధితులంతా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తమ గోడు చెప్పుకొని న్యాయం చేయమని వేడుకోగా స్పందించిన మంత్రి జిల్లా పోలీస్ యంత్రాంగం తో పాటు ఇంటలిజెన్స్ బృందాన్ని కూడా ఆదేశించడంతో రంగంలోకి దిగిన పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి గడిచిన పదిరోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు.కాగా వారం క్రితం కుటుంబ సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా కుటుంబీకుల ద్వారా గణేష్ చెన్నైలో ఉంటునట్లు ఆచూకి తెలియగానే గాలింపును ముమ్మరం చేసిన పోలీసులు గణేష్ ఎవరితో సంప్రదింపులు జరుపుతున్నాడో వారి నెట్వర్క్ ఆధారంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించి గణేష్ అడుగులను ఎప్పటికప్పుడు కనిపెట్టే ప్రయత్నంలో నిమగ్నమవగా చివరకు యూపీలో పోలీసులకు చిక్కినట్లు విశ్వసనీయం సమాచారం.పేద,మధ్యతరగతి బాధితుల సంఖ్య అధికంగా ఉండడంతో సమస్యను అత్యంత సున్నితంగా పోలీసులు డీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది.రోజు కూలి చేసుకునే పేదవారి నుండి మధ్యతరగతి వ్యక్తులే అధిక సంఖ్యలో ఈ ఘటనలో బాధితులుగా ఉన్నందున పూర్తి సమాచారం రాబట్టే వరకూ పోలీసులు విషయాన్ని బయటకు పొక్కనీయకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తుంది.అయితే గణేష్ పలు ఫోన్ నెంబర్లతో బయ్యారంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తన అనుచరులతో పక్కాగా తెలుసుకుంటూ పోలీసులను ప్రక్కదోవ పట్టించే ప్రయత్నాలు సైతం చేయడంతో ఆ ప్రయత్నాలే చివరకు పోలీసులకు పట్టించాయి!?అయితే పోలీసులు ఈ ఘరానా మోసగాడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తారా...లేదా బాధితులకు న్యాయం చేసేందుకు నగదును రికవరీ చేసి బాధితులకు అందజేస్తారా అనేది తెలాల్సి ఉంది.ఈ పరిణామలతో మంత్రి ఆదేశాలకు స్పందించిన పోలీసుల పహారాలో ఎట్టకేలకు గణేష్ పాపం పండిందనే చెప్పాలి.ఏదిఏమైనా ఈ విషయం పై అధికారిక ప్రకటన వచ్చేదాకా వేచి చూడాల్సిందే.

# కార్యకర్త కుటుంబానికి 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

**- మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి .**

**- ఎంపీపీ పాండుగౌడ్**

**- కార్యకర్తల కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ**



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన దండు బాలమల్లు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు యాక్సిడెంట్లో మృతి చెందడం జరిగింది.మృతునికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున,గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుండి మంజూరైన 2 లక్షల చెక్కును మృతుని భార్య బాల్ నర్సవ్వ కు మర్కుక్ మండల ఎంపీపీ పాండు గౌడ్,జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య వారి తో కలిసి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు.2లక్షల రూపాయల చెక్కులను కార్యకర్తల కుటుంబాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సహకారంతో ఇవ్వడం జరిగిందన్నారు.కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రమాద భీమా సౌకర్యాన్ని కేసీఆర్ కల్పించారన్నారు.కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలన్నారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు,కార్యకర్తలు అందరికీ ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామన్నారు,రైతుల యొక్క కుటుంబాలను ఆదుకోవడానికి కూడా రైతు భీమా పథకాన్ని తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో చాలామంది రైతు కుటుంబాలను ఆదుకున్న ఘనత కెసిఆర్ ది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోచగౌడ్,తలకొక్కుల రాములు,ఎడెల్లి మల్లేశం,మధుసూదన్ రెడ్డి,ఉప్పరి అజయ్,జుట్టు సుధాకర్,మేకల శ్రీనివాస్,చెక్కల చంద్రం, బోయిని మల్లేశం,శ్రీనివాస్ గౌడ్,సోమ వెంకటేశం,కుమ్మరి కరుణాకర్, మురళి,ఎల్లం, ఉపేందర్,కుమార్, తదితరులు ఉన్నారు.

# వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్న కొత్త చట్టాలు

**-నూతన క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి-**

**-ఖమ్మం లో న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలిపిన సిపిఐ**



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
వ్యక్తిగత స్వేచ్ఛను హరించేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాలు ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. ప్రజల సమ్మతి లేకుండా పార్లమెంటులో చర్చ జరగకుండా అమల్లోకి తీసుకు వచ్చిన నూతన చట్టాలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం బార్ అసోసియేషన్లో నూతన చట్టాలను రద్దు చేయాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు గురువారం సిపిఐ తరుపున సంఘీభావాన్ని న్యాయవాదుల పోరాటానికి మద్దతును తెలిపారు. ఈ -సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ నూతన చట్టాలను తీసుకు వచ్చే ముందు విస్తృతంగా చర్చ జరగాల్సి ఉందని ఇటువంటిది జరగలేదని పార్లమెంటులో సైతం చర్చ జరగకుండానే ప్రజా వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టాలు స్వేచ్ఛను హరించడంతో పాటు సామాన్యులకు శాపాలుగా మారనున్నాయని ఈ స్థాయిలో చట్టాలను సవరించేటప్పుడు నూతన చట్టాలను -అమలు చేసేటప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కలిగించేవిధంగా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఖమ్మం బార్ -అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటం అభినందనీయమని భారత కమ్యూనిస్టు పార్టీ న్యాయవాదుల పోరాటానికి మద్దతుగా -నిలుస్తుందని ప్రసాద్ తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట-రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, ఐఏఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఏఎల్ -అధ్యక్షులు కె. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లికొంద శరత్బాబు, సీనియర్ న్యాయవాదులు పట్టాభి, అమర్చంద్, -ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ ఈ చట్టాలు స్వేచ్ఛను హరించడంతో పాటు సామాన్యులకు శాపాలుగా మారనున్నాయని ఈ స్థాయిలో చట్టాలను సవరించేటప్పుడు నూతన చట్టాలను -అమలు చేసేటప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కలిగించేవిధంగా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఖమ్మం బార్ -అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటం అభినందనీయమని భారత కమ్యూనిస్టు పార్టీ న్యాయవాదుల పోరాటానికి మద్దతుగా -నిలుస్తుందని ప్రసాద్ తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట-రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, ఐఏఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఏఎల్ -అధ్యక్షులు కె. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లికొంద శరత్బాబు, సీనియర్ న్యాయవాదులు పట్టాభి, అమర్చంద్, -ఉమామహేశ్వరరావు, జివి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



అక్షర విజేత రాయికల్
హిందువులపై, హిందూ దేవుళ్ళపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అంగడి బజార్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో సర్వమత సౌభ్రాతృత్వంతో అన్ని మతాలు సురక్షితంగా, క్షేమంగా ఈ పుణ్య భూమిలో జీవిస్తున్నారంటే కేవలం హిందూమతం గొప్పదనమే కాంగ్రెస్ పార్టీ మతప్రాధికనా విభజించి, మతద్వేషాలను రెచ్చగొట్టి దేశంలో చిచ్చుపెట్టాలని చూస్తుందని, మనదేశంలో ఏ మతానికి కాంగ్రెస్ పార్టీ ఊతమిస్తుందో, దేశ ప్రజలకు తెలుసునని అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఉన్న హిందూ నాయకులు పార్లమెంటులో రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు పౌరుషం ఉంటే ఆ పార్టీకి వెంటనే రాజీనామా చేసి హిందూ సంఘటితం కొరకు హిందువుగా ముందుకు రావాలని కోరుచున్నాము లేనిచో హిందూ ద్రోహులుగా మిగిలిపోతారని వాక్యానించారు భారత పార్లమెంటులో రాహుల్ గాంధీ హిందువులపై హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ధర్మపురి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మల్లారెడ్డి, సంజీవ్, రామకృష్ణ, సంతోష్, లక్ష్మీకాంతం, నరసయ్య, రాజు, గోపి, నరేష్, రమేష్, రాకేష్ లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి



అక్షర విజేత సిద్దిపేట
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ సమాజం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ రైతాంగ సాయుద పోరాటంలో తొలి అమరుడుగా నిలిచారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజ హితం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో , జిల్లా వెనకబడిన అభివృద్ధి శాఖ అధికారి సరోజ, మరియు ఆ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్రనగర్ గ్రామంలో సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై దాడులు ఏసీపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీఐ పూరషోత్తం, సిబ్బంది గజేందర్, అనిల్, నర్సన్న లు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో 7మంది పేకాట రాయులు, 7సెల్ ఫోన్స్, 24,420 రుపాయలను స్వాదీనం చేసుకొని వీరని తదుపరి చర్య నిమిత్తం ఎస్.హెచ్.ఓ నందిపేట్ కు అప్పగించడం జరిగింది.

SUBSCRIBE ENABLE NOTIFICATION
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

## పెద్ద శంకరంపేట లో ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్.



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు చేశారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి కోసం, భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోరజాకర్ల సైన్యాన్ని ఎదురొడ్డి తన ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో జరిగిన పోరాటాల ఫలితంగా మూడు వేల గ్రామాలు నిజాం నుండి విముక్తి కలిగి పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి, గంగారాం, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి - మేయర్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. గురువారం నగరంలోని 26, 46, 48 డివిజన్ ల పరిధిలో 5.5లక్షల నిధులతో చేపట్టే కల్వర్టు పనులను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ప్రారంభించిన పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ల కార్పొరేటర్లు వనిత, అక్బర్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు అరుణ్, రాము ఇంజినీర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా బి.వాని



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేక అధికారిగా బి వాణి,(జిల్లా వ్యవసాయ అధికారి) జగిత్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన ప్రభుత్వం ఎలక్షన్లకు నిర్వహించకపోవడంతో పాలన నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించింది.ఎంపీ డీవో స్వాతి,సూపరిండెంట్ నాగరాజు జూనియర్ అసిస్టెంట్ మోహన్ కార్యాలయ సిబ్బందితోపాటు రమేష్ అనిల్,బాబు,ఈజిఎస్ సిబ్బంది ఎంపీ డీవో స్వాతి,సూపరిండెంట్ నాగరాజు జూనియర్ అసిస్టెంట్ మోహన్ కార్యాలయ సిబ్బందితోపాటు రమేష్ అనిల్,బాబు,ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో వంశీకృష్ణకు అవకాశం కల్పించాలి



అక్షర విజేత:అచ్చంపేట
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ గిరివర్ధన్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. దాదాపు 20 ఏళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లాలో పార్టీకి పెద్దదిక్కుగా ఉండి కాపాడుతూ వస్తున్న వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించడం వలన నల్లమల్ల ప్రాంతానికి మేలు జరుగుతుందని అన్నారు. దాదాపు 15 ఏళ్ల పాటు అధికారంలో లేకపోయినా ఎన్ని ప్రలోభాలకు గురిచేసనా పార్టీ కార్యకర్తలను కాపాడుతూ అండగా నిలిచిన వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ మారకుండా ఉన్న నేత వంశీకృష్ణనేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , సీనియర్ నేతలు నల్లమల ప్రాంతానికి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గెలిచారని, ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటున్న వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నల్లమల ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ధరణి ధరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం తగదు -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ధరణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా యుద్ధప్రాతిపదికన పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారం తీరుపై స్థానిక రెవెన్యూ అధికారులతో సమీక్ష జరిపారు. ఆర్మూర్ మండలం పరిధిలో ఆయా మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. ఒకింత ఎక్కువ సంఖ్యలో ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని గత నెల రోజులుగా సూచిస్తున్నప్పటికీ, వాటి పరిష్కారం విషయంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదని అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రికార్డుల ఆధారంగా దరఖాస్తులను వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి పెండింగ్ దరఖాస్తులన్నింటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు బృందాలను నియమించుకుని క్షేత్రస్థాయి విచారణ జరపాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఎన్. ఎస్. యు .ఐ. ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట లో విద్యాసంస్థల బంద్...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో గురువారం నాడు ఎన్ .ఎస్ .యు. ఐ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు కళాశాలలకు బంద్కు పిలుపునిచ్చాయి . కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ కు ఎలాంటి చర్యలు తీసుకోనందున లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం మాడుతున్న కేంద్ర ప్రభుత్వాని వైఖరికి నిరసనగా నేడు పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ స్టేట్ ప్రెసిడెంట్ బాలమూర్ వెంకట్ పిలుపుమేరకు పేట మండల విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగిందని ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శివ. మహేష్ గౌడ్. శ్యామ్. మైపాల్ గౌడ్. అరుణ్. పవన్. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీడీవో




అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడీవో స్వాతి ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటారు.మొక్కలను నాటడం తో పాటు వాటిని సంరక్షించాలని కాలుష్యం నుంచి భావితరాలను రక్షించిన వారం అవుతామని తెలిపారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించారు నాణ్యతను పాటిస్తూ త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపారు.మరియు నర్సరీ పరిశీలించి నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని,లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వై.బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మోర్తాడ్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా మధుసూదన్



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా మధుసూదన్ అధికారి గురువారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ అధికారిని మండల ఎం.పీ.డీ.వో. తిరుమల, సూపరిండెంట్ లింగం, సీనియర్ అసిస్టెంట్, ఎమ్మార్వై అధికారి, కంప్యూటర్ ఆపరేటర్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారిని సాదరంగా స్వాగతించి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ పరిషత్ ప్రత్యేక అధికారి మధుసూదన్ మాట్లాడుతూ సీ.ఎం. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎం.పీ.టీ.సీల గడువు ముగిసిన వెంటనే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఇబ్బందులు లబ్ధిదారులు మండల ప్రజలు పడకుండా ఉండేందుకు ముందస్తుగానే మండల ప్రత్యేక అధికారులను సిద్ధం చేసి నియమించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఆశయాల మేరకు, ఆకాంక్ష మేరకు, మండల ప్రజలకు ఎలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అందిస్తూ, సమస్యలు సైతం పరిష్కరించి ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తామని మండల పరిషత్ ప్రత్యేక అధికారి మధుసూదన్ అన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్



అక్షర విజేత. రామయంపేట
గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ వైద్య సిబ్బందికి సూచించారు. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు. సందర్భంగా వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. డెంగ్యూ, మలేరియా, డయేరియా, వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 5,2024
హైదరాబాద్

## క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని ఆదేశించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అక్షర విజేత జీలుగుమిల్లి
మండల ప్రజా పరిషత్ కార్యాలయం - జీలుగుమిల్లి లో పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు అధికారులతో సమీక్షా సమావేశా కార్యక్రమం చేయడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... సెంక్షన్ ఆర్డర్ లో ఉన్న వర్కున్ని త్వరితగతన పూర్తి చేయాలనీ, రికార్డ్స్ కరెక్ట్ గా పొందుపర్చాలి..ఎప్పుడు.. ఎక్కడ తనిఖీ చేస్తానో తెలియదు అందరు క్రమశిక్షణ గా ఉద్యోగా బాధ్యతలు నిర్వర్తించాలని... నెంబర్ 1 మండలం గా రూపు రేకలు మారేటట్లు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ ఆదేశించారు...ఈ కార్యక్రమం లో మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము %వీూణూ% -ఆఫీస్ సిబ్బంది, %వీ=ూ% గారు -ఆఫీస్ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, %చీణూ% కూటమి నాయకులు పాల్గొన్నారు...

## రైతు వినూతన పద్ధతిలో కూరగాయల సాగు



అక్షర విజేత పిట్లం
కూరగాయల సాగు వినూతన పద్ధతి ద్వారా రైతు తన పొలంలో ఏర్పాటు చేశారు. వివరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బ్రాహ్మణపల్లి గేటు వద్ద చినబోయిన రమేష్ అనే రైతు తన పొలంలో కూరగాయల సాగు కొరకు వినూత్నమైన పద్ధతి ద్వారా కూరగాయల సాగు చేయడానికి ఏర్పాటు చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా చేయడం వల్ల కూరగాయల దిగుబడి అధికంగా బాగా వస్తుందని రైతుకు నష్టం వాటిల్లదని అధిక లాభాలు పొందవచ్చని వారు సూచించారు.

## దమ్మన్నపేట గ్రామంలో ఎంపీటీసీ చొప్పరి సోమలక్ష్మికి ఆత్మీయ వీడ్కోలు



అక్షర విజేత వర్ధన్నపేట
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఎంపీటీసీచొప్పరి సోమలక్ష్మి ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా దమ్మన్నపేట గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి గ్రామ సెక్రెటరీ జ్యోతిలత అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ భూక్య రమేష్ నాయక్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ బండి రమేష్ వెటర్నరీ డాక్టర్ భూక్య రాజేందర్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సోమలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు వీడ్కోలు సభలో మాట్లాడడానికి కొంత బాధ ఉన్న మరి తప్పనిసరిగా దిగిపోవాల్సిన అవసరం ఉన్నది కాబట్టి మమ్మల్ని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను మేము పనిచేసిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సహకారంతో అదే విధంగా కేఎన్ఆర్ సహకారంతో ప్రతి బజారుకు ప్రతి ఇంటికి సిసి రోడ్లు అదేవిధంగా స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ రైతు వేదికలు చేయించడం జరిగింది మా పిరియడ్లో గ్రామానికి ఎంతో కొంత చేశామనే ఫీలింగ్ తో సంతోషంతో ఉన్నామని తెలియజేస్తున్నాం రాబోయే కాలంలో కూడా గ్రామ డెవలప్మెంట్ కోసంసహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తున్నాము కావున మళ్లీ ఒకసారి మాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ఏకగ్రీవానికి సహకరించినకేఎన్ఆర్ సహకారంతో ప్రతి బజారుకు ప్రతి ఇంటికి సిసి రోడ్లు అదేవిధంగా స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ రైతు వేదికలు చేయించడం జరిగింది మా పిరియడ్లో గ్రామానికి ఎంతో కొంత చేశామనే ఫీలింగ్ తో సంతోషంతో ఉన్నామని తెలియజేస్తున్నాం రాబోయే కాలంలో కూడా గ్రామ డెవలప్మెంట్ కోసంసహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తున్నాము కావున మళ్లీ ఒకసారి మాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ఏకగ్రీవానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ వారికి నాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ఏకగ్రీవానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాం

# బాల్కొండ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

అక్షర విజేత, మోర్తాడ్ : నీట్ పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, ఎన్టిఏ బోర్డును రద్దు చేయాలని కోరుతూ గురువారం దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సందర్భంగా బాల్కొండ మండలంలో బంద్ విజయవంతం అయిందని పి.డి.ఎస్.యు ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా నీటి పరీక్షల పేపర్లు లీకేజీ పై, విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఉద్యమాలు చేస్తున్న, నేటికీ కనీసం బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. అదేవిధంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలనునడిరోడ్డుపై పడే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు.పేపర్ లీకేజీ కావడం దానిపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగాఉండడం సిగ్గుచేటని వారు ఆరోపించారు. గతంలో కేంద్ర మంత్రులు ఎన్టీఆర్ ద్వారా జరిగిన పరీక్షల్లో ఎటువంటి అవకతవకలుగాని, పేపర్ లీకేజీ జరగలేదని, ప్రెస్మీట్లో పెట్టిన కేంద్ర మంత్రులు నేడు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ గ్రంథంలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 30 నుండి 50 లక్షల పైచిలుకు పెట్టి పేపర్ల లీకేజీలకు పాల్పడుతున్నారని, అందులో బిజెపికి సంబంధించిన



మంత్రుల హస్తముందని వారు ఆరోపించారు. అదేవిధంగా ప్రొఫెసర్లు, జి.ఆర్.ఎఫ్ సంబంధించిన నెట్ పరీక్ష పత్రాల్లో కూడా లీకే జరిగిందని ,నెట్టు పేపర్ ని రద్దు చేయడం జరిగిందని, మరి నీట్ పేపర్లో లీకేజీ పాల్పడ్డారని, లీకేజీ చేసిన వారే ఒప్పుకోవడం జరిగిందని, ఎందుకు నీట్ పరీక్ష రద్దు చేయడం లేదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా బోర్డు పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని, ఇలాంటి బోర్డును రద్దు చేయాలని, యధావిధిగా నీట్ పరీక్షలు మళ్ళీ నిర్వహించేలా, పరీక్షల నిర్వహణ పూర్తిగా ఆయా రాష్ట్రాలకు బాధ్యత లను అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా భారతదేశం వ్యాప్తంగా జరుగుతున్న విద్యాసంస్థల బందును విజయవంతం చేస్తున్న, విద్యార్థి యోజన సంఘాల నాయకులను, బందుకు విఫలం చేయడానికి పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని వారు విమర్శించారు. అనేకచోట్ల జిల్లాలో విద్యా సంస్థల బంద్కు విద్య సంఘాల నాయకులు నిరసనల కార్యక్రమాలు చేపడితే, అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. ఇకనైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన తప్పుల్లో నీట్ పరీక్ష వెంటనే రద్దు చేయాలని, ఇలాంటి బోర్డునురద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థుల ఉద్యమాలను చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి సంఘ నాయకులను బెషరతుగా విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు సిద్ధూ, రామ్ లక్ష్మణ్, జంపన్నలతో పాటు విద్యార్థిని, విద్యార్థుల సంఘ నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీ టు పీజీ విద్యా సంస్థలు బంద్ విజయవంతం

అక్షర విజేత సిద్దిపేట
నీట్ పేపర్ లీకేజి మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని వివిధ విద్యార్థి యువజన సంఘాల నాయకులు తెలిపారు. ప్రయివేటు పాఠశాలలో కళాశాలలో యాజమాన్యాలు స్వచ్ఛంద బంద్ సిద్దిపేట పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ కళాశాలలను విద్యార్థి సంఘాలు అనంతరం ప్రభుత్వ బాలుర హైస్కూల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి .శ్రీకాంత్ ,ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె కుమార్,ఏ.ఐ.ఎస్.ఎఫ్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శిలు జేరిపోతుల జనార్ధన్,దాసరి ప్రశాంత్, ఎన్.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు అజ్మత్ , ఏఐవైఎఫ్, పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు శంకర్,అనిల్ మాట్లాడుతూ కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి ఇరవై నాలుగు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ చెలగాటం ఆడిందని, దేశవ్యాప్త ఆందోళనలు జరుగుతున్నప్పటికీ దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సుమారు డెబ్బై పరీక్ష,ప్రవేశ పరీక్షల పేపర్స్ లీకేజీ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు బహిరంగ క్షమపణ చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు



విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్ల పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ,నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు,ఎస్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఎస్.ఎఫ్,ఎన్.ఎస్.యు.ఐ, ఏఐపీఎస్యు జిల్లా నాయకులు నాయకులు సంగెం మధు రామగల్ల నరేష్, ప్రసన్న కుమార్ ,కొండం సంజీవ్,నగేష్,కృష్ణ,అభి,నవదీప్, సమ్మయ్య,యాదగిరి,సాగర్, అనిరుధ్,శ్రవణ్, శ్రీను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి వేడుకలు



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో ఖమ్మం జిల్లా మున్నూరుకాపు యువత అధ్యక్షులు డా. పారా ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా అభిమానులు , కాపు యువత అధిక సంఖ్యలో పాల్గొని వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి వంగవీటి రంగా చేసిన ఎన్నో మంచి పనులను గుర్తు చేసుకున్నారు . వారి జయంతి సందర్భంగా మున్నూరుకాపు యువత జిల్లా అధ్యక్షులు డా. పారా ఉదయ్ మాట్లాడుతూ.... వంగవీటి రంగా 77వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి . వంగవీటి రంగా లాంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా మున్నూరుకాపు కులంలో మేము ఉన్నందుకు గర్వంగా ఉన్నది అన్నారు . వంగవీటి రంగా లాగే మేము కూడా ఎదో కొంచెం మాకు తోచింత పేదలకు సహాయం సేవ కార్యక్రమాలు చేస్తాం అని అన్నారు . వంగవీటి రంగా 77వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి . వంగవీటి రంగా లాంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా మున్నూరుకాపు కులంలో మేము ఉన్నందుకు గర్వంగా ఉన్నది అన్నారు . వంగవీటి రంగా లాగే మేము కూడా ఎదో కొంచెం మాకు తోచింత పేదలకు సహాయం సేవ కార్యక్రమాలు చేస్తాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి శరత్ , గౌరీశెట్టి వినోద్ , ఆర్ కె , సుంకర చిరంజీవి , తోట రమేష్ , కొట్టే రాజేష్ , రావూరి సురేష్ , షిర్డీ సాయి , పోతగాని రమన కుమార్ , క్రాంతి , అశ్విన్ , పారా ఉదయ్ కిరణ్ , ప్రసాద్ కళ్యాణ్ కాపు యువత మరియు అభిమానులు పాల్గొన్నారు .




## జూపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విదేశీ మహిళ

## గ్రామీణ ప్రాంతాల వాతావరణ స్థితిగతులపై విద్యార్థులతో- నైనా



అక్షరవిజేత,చారకొండ:

చారకొండ మండలం జూపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన విదేశీ మహిళ నైనా.ఇటీవల అలస్క స్టేట్ కు చెందిన నైనా గ్రామీణ ప్రాంతాల వాతావరణ పరిస్థితులు,గ్రామీణ ప్రజల స్థితి గతులపై భారత్ లో పరిశోధన చేస్తున్నారు.గురువారం జూపల్లిప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నైనా,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విమలాదేవి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో ఇక్కడి వాతావరణం స్థితిగతులు,గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనశైలి పై పాఠశాలలోని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నైనా చదువు విద్యభ్యాసం అలస్కా దేశ స్థితిగతులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పిజి తదితర అంశాలన్నీ విద్యార్థులతో తెలుగులో మాట్లాడటం వినటం చర్చించారు.పాఠశాలప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు నైనా విమలాదేవి లకు శాలువలతొ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చారకొండ మండల రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు ఆర్ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు అమరేందర్,నారాయణ, విజయలక్ష్మి,హరిలాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ.



అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మొదటి సంవత్సరంలో విద్యార్థులు చేరిన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి ఆయనకు వివరించారు. కళాశాలలో మెరుగైన ఫలితాలు రావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు .కళాశాలలో ఆశించిన స్థాయిలో అడ్మిషన్లు రావడం పట్ల ఆయన ప్రిన్సిపాల్ ను అభినందించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యపుస్తకాలు అందజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఉన్న వాళ్ళ సమస్యలను ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అధికారి దృష్టికి తీసుకువచ్చారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

## చిగురుమామిడి మండల ప్రత్యేక అధికారిగా బి నరేందర్

అక్షర విజేత: చిగురుమామిడి



చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బి నరేందర్ గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం ఆయన కరీంనగర్ జిల్లా వెటర్నిటీ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారిగా పనిచేస్తున్నారు. జడ్పిటిసి ఎంపీటీసీల పదవి కాలం పూర్తవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మండలాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది.స్థానిక సంస్థల్లో కులగణన చేపట్టెంతవరకు ఎన్నికలు నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంలో సుమారు అరు నెలల వరకు మండలాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించే అవకాశాలు ఉన్నాయి

# గ్రామాల అభివృద్ధి లో ప్రజా ప్రతినిధులపాత్ర కీలకం

అక్షర విజేత గద్వాల్ బ్యూరో

మీరు ప్రజలకు చేసిన సేవా చిరస్థాయిగా గుర్తుండిపోతుంది ..
కెసిఆర్ నాయకత్వంలోని గద్వాల అన్ని రంగాలలో అభివృద్ధి
గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి .

పదవీకాలం పూర్తి కావడంతో గద్వాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే గారిచే ఎమ్మెల్యే ఆత్మీయ సన్మానం.. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి . ఆధ్వర్యంలో నిర్వహించిన గద్వాల నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలను శాలువా మరియు మెమోంటోలతో ఘనంగా సత్కరించారు ... ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేఆశీస్సులతో సహాయ సహకారాలతో మేము ప్రజా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొంది. ఎమ్మెల్యే సహకారంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే గారు ప్రత్యేక నిధులతో గద్వాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్, అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడేమైన అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈ ఐదేళ్ల పదవి కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలాల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేసహకారంతో కృషి చేయడం జరిగింది. గత గత ప్రభుత్వాల కన్నా కెసిఆర్ పాలనలోనే గద్వాల నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం కావడం జరిగిందని తెలిపారు.

ఎమ్మెల్యే అన్ని విధాలుగా అండగా ఉంటూ భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి మాకు ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు. పదవి కాలం పూర్తి అయిన తర్వాత కూడా మేము నిరంతరం ఎమ్మెల్యే వెంటే ఉంటూ ప్రజా క్షేత్రంలోని ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల కోసం గద్వాల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ.....

గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో పరిపాలించడం జరిగింది. ఎవరి వల్ల సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో కెసిఆర్.పాలనలోనే గద్వాల నియోజకవర్గంలో అన్ని



రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరిగింది. వ్యవసాయం, విద్యా వైద్య గ్రామీణ అభివృద్ధి పల్లె ప్రకృతి వనాలు ఇలా అనేకమైన కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అందించి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలను అందించి అదేవిధంగా ప్రతి గ్రామంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసుకుని ప్రతి గ్రామాలను కూడ అన్ని మౌలిక సదుపాయాలతో గ్రామాలలో మంచి సీసీ రోడ్డులు డ్రైనేజీ నిర్మాణాలు డంపింగ్ యార్డు స్మశాన వాటికలు రైతు వేదికలు ఇలా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేసుకొని గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి సాధ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా నన్ను మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఐదేళ్లపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాల అభివృద్ధి కోసం కృషిచేసిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కొరకు నేను పడ్డ తాపత్రయం మాటల్లో చెప్పలేనిది...

**- ఎమ్మెల్యే సహకారం ఉంటే ఇంకా అభివృద్ధి చేసే వాడిని.**

**- అధికారం కోసం పార్టీలు మారే నాయకులు ఏమీ అభివృద్ధి చేస్తారో ప్రజలకు చెప్పాలి.**

**-ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.**

**- రానున్న రోజుల్లో కూడా ప్రజలకు అండగా ఉంటా.**

**- నా వంతుగా సహాయం చేశాను అది నా పెదనాన్న నుంచి నేర్చుకున్న గుణం.**

**- ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి**



అక్షరవిజేత, శంకర్ పల్లి :

ఐదేళ్లుగా ఎంపీపీగా తన పదవిని విజయవంతం చేసుకున్న సందర్భంగా శంకర్ పల్లి ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా%ొ% అప్పటి టి ఆర్ ఎస్ పార్టీకి, నాకు ఓటు వేసి గెలిపించిన గాజులగూడ, లక్ష్మారెడ్డిగూడ, ఆలంఖాన్ గూడ గ్రామల ప్రజలకు, నాకు అండగా నిలిచిన నాయకులకు, ఎంపీటీసీలకు, సర్పంచులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపిపి 5 ఏండ్ల కాలంలో మన మండలంలోని గ్రామాల అభివృద్ధి కొరకు నేను పడ్డ తాపత్రయం మాటల్లో చెప్పలేను. నా శక్తి ఉన్నంతవరకు కృషి చేశాను, నా శక్తికి మించిన పనులు కొన్ని చేయలేకపోయాను. వాటిని కూడా రానున్న రోజుల్లో తప్పకుండా చేపించే ప్రయత్నం చేస్తాను. ఎమ్మెల్యే సహకారం ఉంటే ఈ ఇబ్బంది వచ్చేది కాదు. ఇంకా అద్భుతంగా మండల అభివృద్ధి జరిగేది. మండల పరిషద్ నిధులు 5.5 కోట్లు, రూర్బన్ నిధులు 25 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 8 కోట్ల తో మండలంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. అధికారంకోసం పార్టీలు మారే నాయకులు శంకర్ పల్లి లో ఏమి అభివృద్ధి చేస్తారో ప్రజలకు చెప్పాలి. ఎమ్మెల్యే ఎన్నికల్లో గ్రామాలల్లో ఓట్లు వేయించోవటానికి ఎన్నో చెప్పిన ఎమ్మెల్యే వెంటనే ఆ పనులు పూర్తి చేయాలి. అభువృద్ధిలో రాజకీయాలకు చోటు ఉండొద్దు అనేది నా తపన, ఎందుకంటే ప్రజలకు మనం సేవచేయటానికి ఉన్నాము తప్ప వారిపైన రాజకీయాలు రుద్దటానికి కాదు అనేది నా భావన, అదేవిధంగా నేను 5 ఏండ్ల కాలం నడుచుకున్నాను. ఎవరికి ఏ అవసరం ఉన్న నాకు ఉన్న వనరుల్లో నా వంతుగా సహాయం చేశాను, అది నేను నా పెదనాన్న నుంచి నేర్చుకున్న గుణం. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు అండగా నిలిచే భాద్యత మరవను అనేది స్పష్టం చేస్తున్నాను. వాళ్ల తరఫున పోరాటం చేస్తూనే ఉంటాను. అది ఏ రూపంలో అనేది కాలమే నిర్ణయిస్తుంది. మరొక్కసారి%ొ% నాకు అండగా నిలిచిన నా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు

**- -సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ**

**- సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

అక్షర విజేత ఖమ్మం :-

ఖమ్మం :- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిపిఎం జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విస్నూరు దేశముఖ్‌ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్యను స్మరించుకొవడమంటే నాటి ఆంధ్ర మహాసభ ఏర్పాటు, దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, వేల గ్రామాలు వెట్టి, దోపిడీ నుండి విముక్తి, 4వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు స్మరించుకొవడమే అని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖించదగిన పోరాటంగా, దేశంలో జరిగిన అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన, దేశంలో భూ సంస్కరణల (భూ పంపిణీ) చట్టం ఏర్పాటుకు, భూ సీలింగ్ చట్టం ఏర్పాటుకు పునాదిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందన్నారు.




నేటి బిజెపి ప్రభుత్వం నాటి పోరాటంలో అగ్రభాగాన నిలిచిన కమ్యూనిస్టులపైన దాడులు, జనసంఘ్ ఆర్.యస్.యస్ పేర్లతో భూస్వాములకు, జాగిర్దార్లకు అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. ఇటువంటి మహత్తర పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో వివిధ కార్మిక, వ్యవసాయ చట్టాల మార్పుల ద్వారా కేంద్రం తెరలేపుతున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, ఆర్.ప్రకాష్, జిల్లా నాయకులు బొడపట్ల రవీందర్, యస్.కె.మీరా, బత్తిని ఉపేందర్, వై.శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు అఫ్జల్, కళ్యాణ నాగేశ్వరావు, గణపతి, గద్దల రత్నమ్మ, రాంమూర్తి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.




## మంగళగిరిలో నారా లోకేష్ ని కలిసిన టిడిపి మాజి నీటి సంఘం అధ్యక్షులు....



లిఅక్షరవిజేత,భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు కోళ్ల సీతారాం మంత్రి నారా లోకేష్ ని మంగళగిరిలోని క్యాంప్ ఆఫీస్ నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అనంతరం ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు అనంతరం నియోజవర్గ సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



అక్షరవిజేత,కంగ్టి : నీట్ పరీక్ష రద్దు , ఎన్టిఏ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కంగ్టిలో కాంగ్రెస్ నాయకులు , విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనది. ఒక్కరోజు ముందే బంద్ కు గెలుపునివ్వడంతో ప్రైవేట్ సంస్థలు ప్రత్యేకంగా చదువు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలు తెరిచి ఉండటంతో నాయకులు అక్కడికి వెళ్లి విద్యార్థులను బయటకు పంపి తరగతులను బహిష్కరించారు. నిరసనలు మహిపతి , చెన్న బసప్ప , ఎస్ఎఫ్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు గ్రామంలో మన్యం వీరుడు 127వ జయంతి వేడుకలు....



అక్షర విజేత కోటనందూరు. కోటనందూరు గ్రామంలో మన్యం వీరుడు 127వ జయంతి వేడుకలు గురువారం జరిగింది. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం స్థానిక మండలంలో కోటనందూరు గ్రామంలో సి ఐ టి యు మండల కార్యదర్శి షేక్ పద్మ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.వక్తలు మాట్లాడుతూ 04౹07౹1897వతేదిన పాంద్రంగి గ్రామంలో జన్మించారు.25ఏళ్ళ వయసులో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన తెలుగు తేజం.... స్వాతంత్ర సమరయోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నీ ఏసు రత్నం, దేవుడమ్మ, దుర్గ ,పార్వతి, కమలామణి ,సత్యవతి ,అప్పల నరస , రాజకుమారి, మన్య రత్నం తదితరులు పాల్గొన్నారు.

# అనతి కాలంలోనే కాంగ్రెస్ అవినీతి అక్రమాలకు పాల్పడుతుంది

# -బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పదవి కాలం ముగిసిన నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ల తో పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి , బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం రోజున నిర్వహించారు. పదవి కాలం ముగిసిన జెడ్పిటిసిలకు, ఎంపీపీలకు, ఎంపీటీసీలకు, మండల కో ఆప్షన్లకు, సాదరంగా ఆహ్వానించి పూలమాలలు వేసి శాలువాలు కప్పి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని జెడ్పిటిసి లు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులతో సాహసం భోజనం గావించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలుగా మండల పరిషత్ సభ్యులు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో, అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మాజీ.సీ.ఎం. కేసీఆర్ ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గం లో తాను మండల పరిషత్ సభ్యుల ద్వారా, స్థానిక గ్రామ ప్రజాప్రతినిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగతంగా తనపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యేపేర్కొన్నారు. తనపై, టిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని తప్పుడు దుష్ప్రచారాలు చేసిన ప్రజలు కొద్దిగా నమ్మినప్పటికీ, ఎన్నికల్లో మాత్రం తన విజయాన్ని మాత్రం ఎవరు ఆపలేదని, బాల్కొండ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని ఎమ్మెల్యే అన్నారు. ఎవరైనా ఎంతటి వారైనా తనపై ప్రచారాలు చేసేవారు గుడిమెట్లు ఎక్కువదామని, గుడిమెట్ల మీద తప్పుడు ఆరోపణలు చేసిన వారు రుజువు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తనపై, బి ఆర్ ఎస్ పార్టీపై తప్పుడు విష ప్రచారాలు చేసిన వారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన, కాంగ్రెస్ నాయకుల వ్యవహారం ఎలా ఉందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకరు ఆఫీసులను పంచుకుంటే, మరొకరు ఇసుక రీచ్ లను పంచుకుంటు, జెసిబి లతో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ,బాల్కొండ ఎమ్మెల్యే ఆరోపించారు. కొందరు కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ పథకాల లబ్ధిదారులకు మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలను అందించేందుకు తమ సొంతంగా డబ్బులు ఖర్చు చేసుకొని మంజూరు ఇప్పిస్తే, ఇప్పుడు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ పథకాల లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. టిఆర్ఎస్ నాయకులు ఓపిక పట్టాలని, కాంగ్రెస్ నాయకులు మరి కొన్ని రోజుల్లోనే వారు చేస్తున్న ఆగడాలపై, పైరవీల పై, పెత్తనాలపై, అక్రమాలపై ప్రజలు దృష్టి సారించి గ్రహిస్తున్నారని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేములప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులకే మంచి పేరు ఉందని, మళ్లీ ప్రజలు మిమ్మల్ని, నన్ను ఆశీర్వదిస్తారని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అంటే 200 రోజులుపూర్తయిందని, మరో నాలుగు నెలల్లో సంవత్సరం కూడా పూర్తవుతుందని, వారి బండారం బయటపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యాలరీలు అమలు చేస్తామని చెప్పి, ఒక ఉచిత బస్సు తప్ప ఏ హామీ సక్రమంగా అమలు చేయడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి అభివృద్ధి పనులు ఎక్కడా చేపట్టలేదు అన్నారు. ఒకవేళ చేసిన అభివృద్ధి పనులకు సైతం బిల్లులు అందాలంటే మూడుపులు ఇవ్వాల్సిందేనని అలాంటి పరిస్థితి వస్తుందని, బాల్కొండ ఎమ్మెల్యే అన్నారు. స్థానిక సంస్థలకు గత ఆరు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నిధులు మంజూరు చేయకపోవడంతో పారిశుద్ధ కార్మికులకు ఇప్పటివరకు జీతాలు రావడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని, తరువాత పూటకో మాట మార్చి ఇప్పుడు ఆగస్టులో అంటున్నారని, రుణమాఫీ కోసం విధివిధానాలను కాలయాపన చేస్తున్నారన్నారు. తమ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 70 శాతం రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, మిగిలిన వారికి రుణమాఫీ చేయకుండా మళ్లీ కొత్తగా తీసుకున్నవారు ఏ ప్రభుత్వం దగ్గర డాటా ఉంది, వారికి రెండు లక్షల రుణమాఫీ చేయకుండా విధివిధానాలు అంటూ జాప్యం చేయడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన, రైతుల పక్షాన, ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ఉద్యమాలు చేస్తూ నిలదీస్తామన్నారు. అంతేకాకుండా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి కోతలు, ఆంక్షలు విధించకుండా రుణమాఫీ చేయాలన్నారు. రైతుబంధు సక్రమంగా అందించడం లేదని, గ్రామ గ్రామాన సమావేశాలు పెట్టి రైతుబంధులు సైతం కోతలు విధించే విధంగా ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. పోతాలు విధించి రైతుబంధు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రతి ఒకరికి ఎలాంటి నిబంధనలు లేకుండా రైతుబంధు, రుణమాఫీ అందించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద , తులం బంగారం ఆమెని నెరవేర్చకుండా, కెసిఆర్ మంజూరు చేసిన లక్ష రూపాయల చెక్కుల దగ్గర చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఇకనైనా 4000 పెన్షన్, మహాలక్ష్మి కింద 2500, హామీలు ఇచ్చి ప్రభుత్వం అమలు చేయకుండా మాట తప్పిందన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల్లో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు చేస్తూ వారికి అందించేలా ప్రతి కార్యకర్త కృషి చేస్తూ ప్రజలకు మళ్లీ కృషి చేస్తే, అన్ని వర్గాల ప్రజలు, రైతులు మహిళలు మన పక్షాన నిలుస్తారని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే పార్టీ మార్చేది వ్యక్తిగత ప్రయోజనాల కోసమా?

# గద్వాల అభివృద్ధి కోసమా కాంగ్రెస్ నాయకులు?

అక్షర విజేత గద్వాల బ్యూరో
గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి తరపున కాంగ్రెస్ అభ్యర్థి సరిత తిరుపతయ్య మీద గెలుపొంది శాసనసభకు ఎన్నిక కావడం జరిగింది కానీ ప్రజల్లో భారత రాష్ట్ర సమితి పై పూర్తి వ్యతిరేకత భావం ఉండడం వల్ల రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం లోకి రాలేకపోయింది.ఈ నేపథ్యంలో గత నెల రోజులుగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు కాంగ్రెస్ లోకి పార్టీ మారుతున్నా రంటూ మీడియాలో ప్రచారం కావడం జరుగుతుంది. వాస్తవానికి గత ఐదు సంవత్సరాలుగా ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు కానీ గద్వాల అభివృద్ధి కొరకు ఎటువంటి కార్యక్రమాలు చేపట్ట లేకపోగా అప్పుడున్న మంత్రులతో విరోధం పెట్టుకుని మన గద్వాలకు నిధులు రాకుండా చేసినారు. ఎన్నికలలో కూడా కొంతమందిని కోవర్టులను కాంగ్రెస్ పార్టీలోకి పంపి సరితా తిరుపతయ్య ఓడిపోవడానికి కుట్రలు పన్నడం జరిగింది.ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతానంటూ మీడియా లీకులు ఇచ్చి సరితా తిరుపతయ్య ని ఇబ్బందులు పాలు చేస్తున్నారు వాస్తవానికి ఆయన అధికార పార్టీలోకి ఉన్నప్పుడు కూడా అభివృద్ధి కార్యక్రమాలు శూన్యం ... కేవలం ఇప్పుడు గతంలో కొన్ని కాంట్రాక్టు పనులు వాళ్ళ బంధువర్గం చేయడం జరిగింది వాళ్లకు బిల్లులు ఆగిపోవడం వలన స్వప్రయోజనాల కోసం వాళ్ళ బిల్లులు నిధులు రాబట్టుకోవడానికి మాత్రమే అధికార పార్టీలోకి మారుతున్నారంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు ఇంకా ఎన్ని రోజులు ఈ డ్రామాలు కొనసాగుతాయో అర్థం కావట్లేదని రాజకీయాలంటేనే అసహ్యించుకుంటున్నారు ప్రజలు నిజంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి పోవాలనుకుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లాలని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఇలా ప్రజలు ఒక్కొక్కరు ఒక్కొక్క అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. గద్వాల ప్రజలు చివరకు ఏం జరుగుతుందో చూద్దామని వేచి ఉన్నారు.

# దళితుల స్మశాన వాటికకు హక్కు పత్రం ఇవ్వండి. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం

# నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో దళితుల ధర్నా

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూరు గ్రామ దళితులు తాత ముత్తాతల నుండి ఎవరైనా చనిపోతే సర్వే నంబర్ 60/అ1 విస్తీర్ణం 0.23 గుంటలలో బోందలు పెడుతున్నారని, దానికి ఎటువంటి హక్కు పత్రం లేకపోవడంతో కొంతమంది రియల్టర్లు కబ్జా చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని, మెదక్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అన్నారు. గురువారం తహశీల్దారు కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ కమలద్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామానికి చెందిన దళితులు ఎవరైనా మరణిస్తే ఆ స్థలలోనే బొందలు ఏర్పాటు చేసుకునేవారని గుర్తుచేశారు. గ్రామ పంచాయతీ దళితులకే ఆ స్థలం చెందినట్లుగా తీర్మానం చేసి ధ్రువ పత్రం ఇచ్చినప్పటికీ అధికారికంగా ప్రభుత్వం నుండి ఎటువంటి సర్టిఫికెట్ లేకపోవడంతో కొంతమంది రియల్టర్లు కబ్జా చేసుకోవాలని దళితులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పోయిన నెలలో మెదక్ జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్లో మొరపెట్టుకున్నా నేటివరకు కనీసం పంచనామా చేయలేదని, వెంటనే అధికారులు పంచనామా చేసి దళితులకు హక్కు పత్రం ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్



కార్యదర్శి కడారి నాగరాజు, గ్రామ దళితులు కుమార్, యాదయ్య, లచయ్య, దేవరాజు, సాలయ్య, పోచయ్య, శోభ, లక్ష్మి, యశోద, సుశీల, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ని కలిసిన ఎమ్మెల్యే



అక్షర విజేత పిట్లం.
ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి శ్రీమతి దీపా దాస్ మున్షీ నీ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం మరియు పలు అంశాల గురించి చర్చించారు..

## గ్రామస్థాయి ప్రజా వాణి కార్యక్రమములో దరఖాస్తుల స్వీకరణ.



అక్షర విజేత,కొండమల్లేపల్లి.
కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో గల చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీలో ఈరోజు ప్రజావాణి కార్యక్రమము పంచాయతీ సెక్రెటరీ పి సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజావాణి వలన ప్రజలకు సమస్యలను తీరుతాయని, అలాగే ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి కూడా ప్రజలు తెలుసుకునే విధంగా గ్రామపంచాయతీలోనే అన్ని సమస్యలు చెప్పుకునే విధంగా జరుగుతుందని తెలియజేశారు. తరువాత వీధిలో ఉండే జీవాలకు దాహం తీర్చే తొట్లను శుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల అవి అనారోగ్యానికి గురవుతావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కు సంబంధించిన ఒక్క దరఖాస్తునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్కూల్ హెడ్మాస్టర్ జి కోటయ్య, గోపాలమిత్ర భూతరాజు సైదులు, ఏఎన్ఎం యన్ లలిత, ఏ అనూష, అంగన్వాడి టీచర్ ఆర్ భాగ్యలక్ష్మి, ఆర్ సుజాత, సంఘ బంధం అధ్యక్షురాలు యన్ స్వరాజ్య లక్ష్మి , ఆశా వర్కర్ నీలమ్మ, వివో ఏలు జి ముత్యాలి, జె బాబు, లైన్మెన్ సి హెచ్. నరేందర్,పాల్గొన్నారు.

## గడ్డం భద్రయ్య పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



అక్షర విజేత, మధిర
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు మృదు స్వభావి నిస్వార్థపరుడు గొప్ప నాయకుడు ఉద్యమ సూర్యుడు బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు గడ్డం భద్రయ్య 66వ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధులకి, మతిస్థిమితం లేని వారికి పండ్లు, స్వీట్లు, అన్నదాన ఏర్పాటు చేశారుఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన భద్రయ్యకు, కుటుంబ సభ్యులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు, భద్రయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గడ్డం భద్రయ్య గడ్డం రమేష్, తదితరులు పాల్గొన్నాం

## డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

### కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో సిఆర్ఐఎఫ్ నిధులతో నిర్మిస్తున్న ఇందుర్తి -సుందరగిరి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నిర్లక్ష్యం చేస్తూ తీవ్ర జాప్యం చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా సంబంధిత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి కి పిర్యాదు చేశారు. రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్న మూలంగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నదనీ. అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. సదరు కాంట్రాక్టర్ ఒక్క పని కూడా పూర్తి చేయకుండా అక్కడ కొంత, ఇక్కడ కొంత పనులు చేయడం వల్ల కొంత మంది అదే పనిగా విమర్శిస్తుండటం వలన ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్ళుతున్నాయనీ ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఇందుర్తి హైస్కూల్ నుండి సంగోజిపేట చెరువు కట్ట వరకు కంకర పోసి వదిలి వేసి. గాగిరెడ్డిపల్లి – సుందరగిరి గ్రామాల మధ్య సింగిల్ రోడ్డు మాత్రమే వేసి, మిగితా సగం వదిలివేసరాన్నరు. ఈ డబుల్ రోడ్డు పని అస్తవ్యస్థంగా నడుస్తున్నందున ఈ కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై స్పందించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంబంధిత కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి వివరణ కోరగా నిర్మాణ పనులు కొంత ఇబ్బంది అయినా మాట వాస్తవమే నాలుగు రోజుల్లో పని పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి రెండవ ఎంపీటీసీ చంద్రకళ,మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )
మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ సమీపంలో ఉన్నటువంటి కొండపోచమ్మ రిజర్వాయర్ లోని నీటిని కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలని మండల తహశీల్దార్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పాండు సింగ్,మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయమే జీవన ఆధారంగా ఉన్నటువంటి రైతులకు యధావిధిగా కొండపోచమ్మ రిజర్వాయర్ కాలువల ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో తిరగబడి ధర్నాలు రాస్తారోకోలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్, రాజేందర్ సింగ్,కొమరయ్య యాదవ్, మహేందర్,మధు, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం




అక్షర విజేత, నిజామాబాద్ సిటి
: దేశంతోపాటు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఐక్య విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిట్ ప్రశ్న పత్రాల అవకతవకలపై నెలరోజులపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేయడం విడ్డూరమని అన్నారు. నీట్, నెట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో పెద్ద మాఫియా దాగి ఉందని, కేంద్ర ప్రభుత్వం దోషులను తప్పించడం కోసమే దున్నపోతు మీద వర్షం కురిసినట్టు పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు. పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నీట్, నెట్ లను రద్దుచేసి పరీక్షల్ని రీ కండక్ట్ చేయాలని దోషులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసి 24 లక్షల మంది విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ సమస్యల్ని పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వంను హెచ్చరించారు. బంద్ అనంతరం నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమైన చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏ.ఐ.పి.ఎస్.యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అశ్రుద్దిన్ ఎన్.ఎస్.యు.ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి బోడ అనిల్, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అశ్రుద్దిన్ ఎన్.ఎస్.యు.ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పి.డి.ఎస్.యు, ఏ.ఐ.పి.ఎస్.యు సంఘాల నాయకులు మహేష్, సందీప్, కుషాల్, మైపాల్, సునీల్, నజీర్, నిఖిల్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



అక్షర విజేత కొండపాక
కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డ సంఘటన బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుద్దెడ గ్రామంలోని జయశంకర్ నగర్ లో నివాసం ఉంటున్న కాటశేఖర్ తాలం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. కాగా దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాను పగలగొట్టి సుమారు 15 తులాల వెండి పట్టగొలుసులు, 50 వేలు నగదు దొంగిలించుకుని వెళ్లినట్లు బాధితుడు శేఖర్ తెలిపారు. ఈ ఘటనతో శేఖర్ కన్నీటి పర్యంతమయ్యారు. బాధితుని ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి.



అక్షర విజేత, కొండ మల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మరియు టియుడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు విరహత్ అలీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహతలి మాట్లాడుతూ విలేకరులు అంతా ఐక్యతగా ఉండాలని ప్రజల పట్ల పోరాడాలని నీతిగా నిజాయితీగా నడుచుకోవాలనివిలేకరులకు సూచించారు. అదేవిధంగా టి యు డబ్ల్యూ విలేకరుల సాధన కోసం ఏ విధంగా పోరాడుతుందో తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో జువ్వడి నర్సింగ్ రావు పుట్టినరోజు వేడుకలు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పుట్టినరోజు వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించారు యువజన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ సమీపంలోని నివేదిత వృద్ధాశ్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పళ్ళు పంపిణీ చేశారు అనంతరం కేక్ కత్తిరించి వృద్ధులతో ఆశ్రమ నిర్వాహకులతోకలసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ బీసీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి ఉపాధ్యక్షులు సైదు గంగాధర్ ప్రధానకార్యదర్శిలు సరికేల్లా నరేష్ లక్ష్మన్ కాంగ్రెస్ కార్యకర్తలు సదానంద చారి జనార్దన్ విజయ్ రంజిత్ నర్సయ్య కాశిరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు జువ్వాడి అభిమానులు పాల్గొన్నారు

విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జులై 5,2024
హైదరాబాద్

STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION

## విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు

**- త్రిబుల్ రైడింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం -**

**- గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి-**



అక్షర రజిత గజ్వేల్ :
గజ్వేల్ పట్టణంలో శివాజీ స్టాచ్ వద్ద గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు .వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిబ్బంది. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ లకు సన్మానం

**-ప్రజా సేవకుల సేవ చేయాల్సిందే ఎంపీపీ మంచాల అనసూర్య కనకరాములు**




అక్షర విజేత కొండపాక
కొండపాక మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రజాసేవకుల్లా సేవ చేయాల్సిందేనని వారికి వీడ్కోలు ఉండదని కొండపాక ఎంపీపీ మంచాల అనసూయ కనక రాములు వైస్ ఎంపీపీ దేవి రవీందర్ అన్నారు. గురువారం కొండపాక సమీకృత మండల కార్యాలయంలో ప్రస్తుత ఎంపీటీసీల పదవీకాలం ముగిసినందున వారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తామన్నారు. వారికి పదవి విరమణ వీడ్కోలు ఉండవని, కేవలం అధికారులకు మాత్రమే వీడ్కోలు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీటీసీలు పదవి కాలంలోని వారి అనుభవాలను సమావేశంలో తెలిపారు. అనంతరం మండలంలోని ఎంపీటీసీలను, మండల,గ్రామస్థాయి అధికారులను శాలువా మొమెంటులతో ఎంపీపీ వైస్ ఎంపీపీలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ నాగేందర్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, విశ్వనాథ్ పల్లి-రవీంద్రనగర్ సర్పంచ్ లింగారావు,ఎంపీటీసీలు బాలాజీ, భూములు గౌడ్, ఆంజనేయులు, ఆరుట్ల లక్ష్మి కనకయ్య, పిల్లి శిరీష నాగరాజు, నందాల మండల,గ్రామస్థాయి అధికారులను శాలువా మొమెంటులతో ఎంపీపీ వైస్ ఎంపీపీలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ నాగేందర్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, విశ్వనాథ్ పల్లి-రవీంద్రనగర్ సర్పంచ్ లింగారావు,ఎంపీటీసీలు బాలాజీ, భూములు గౌడ్, ఆంజనేయులు, ఆరుట్ల లక్ష్మి కనకయ్య, పిల్లి శిరీష నాగరాజు, నందాల శ్రీనివాస్, హరిత సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలు

**-మోసపోతున్న బాధితులు**

**-అనుమానం వస్తే 1930కి ఫోన్ చేయాలి**









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలో సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నాయని, అవగాహన లోపంతో ప్రజలు మోసాల బారిన పడుతున్నారని, ప్రజలను ఎలా మోసం చేయాలి, సులభంగా నగదు ఎలా సంపాదించాలనే ఆలోచనల్లో ఉన్న కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ప్రజలను తమ మాయ మాటలతో వారిని తమ ఉచ్చులోకి దించి ప్రలోభాలకు గురి చేస్తున్న సంఘటనలు కోకోల్లాలు. మోసపూరితమైన కల్స్ చేసి వారిని మోసాల పాలు చేస్తున్నారు. మీకు పది లక్షల లాటరీ వచ్చిందని, మీ ఖాతనంబరు చెప్పాలని, ఓటిపి చెప్పాలని, తాము ఫలాన బ్యాంకు నుంచి కాల్ చేస్తున్నామని ప్రజలు నమ్మేలా సైబర్ నేరగాల్లు ఫోన్ కాల్స్ చేస్తున్నారు. వచ్చిన కాల్స్ కు నమ్మిన కొందరు వారు చెప్పిన విధంగా చేసి తమ ఖాతలో ఉన్న డబ్బును వారికి ధారదత్తం చేస్తున్నారు. వచ్చిన కాల్స్ గురించి తెలుసుకోకుండా ఇలా వారు చేసే మోసాల బారిన పడుతున్నారు. ఇలా అడుగున జిల్లా వ్యాప్తంగా మోసాలు జరుగుతున్నాయి. మరి కొందరు తమకు ఫలాన కంపె నీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు వస్తుందనే ఆశతో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు సైతం ప్రజల అమయాకత్వాన్ని అవకాశంగా తీసుకొని కొత్త కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. దీని వల్ల నగర, పట్టణ, గ్రామీణ ప్రజలు అనే తేడా లేకుండా ప్రజలుమోసాలకు గురవుతున్నారు. ఇటీవల జిల్లాలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్న, వాటిని నియంత్రించ లేని పరిస్థితుల్లో పోలీసు శాఖ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెరిగిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రజలను నానా రకాలుగా మోసాలను ఎదుర్కొంటున్నారు. సాంకేతిక వల్ల నిత్యజీవితంలో అవసరాలను సులభంగా పూర్తి చేసుకుంటున్నామనే భావన ఉన్నా, అదే సాంకేతిక ఉచ్చులో పడి ప్రజలు ఎందరో మోసాలకు గురవుతున్నారు.

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ప్రజలు సైబర్ నేరాగలపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఇటువంటి కాల్స్ వచ్చినప్పుడు అవగాహన కోసం పోలీసు శాఖను సంప్రదించాలి. పోలీసు శాఖ ద్వారా ఏర్పాటైన సైబర్ సెల్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలి. డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. తమకు సంబంధించిన ఎటువంటి సమాచారం ఇవ్వరాదు. సైబర్ పోసానికి గురి కాకుండా ఉండేందుకు తమకు వచ్చిన గుర్తు తెలియని కాల్ విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. గుర్తు తెలియని కాల్స్ వచ్చినట్లయితై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-ఓటిపిలు చెప్పరాదు - సైబర్ క్రైమ్ ఏసీపి వెంకటేశ్వర్రావ్**

సైబర్ మోసాల వల్ల అప్రమత్తంగా ఉండాలంటే గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్ కు ఎటువంటి సమాధానాలు ఇవ్వరాదని, ముఖ్యంగా ఫలాన బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాము, ఓటీపి చెప్పాలని కాల్స్ చేస్తే వారికి ఓటిపి చెప్పకూడదని, షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టండి, మీకు గిఫ్ట్ లు వచ్చాయి లాంటి అనేక రకాలుగా సైబర్ మోసగాళ్లు తమ ఉచ్చులో పడేయడానికి ప్రయత్నాలు చేస్తుంటారని, వారి మాయ మాటలను నమ్మవద్దని సైబర్ క్రైమ్ ఏసీపి వెంకటేశ్వర్రావ్ ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. మరి కొందరు సైబర్ నేరగాళ్లు మీరు కొనుగోలు చేసిన వస్తువులకు ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందని, మీరు వెంటనే డబ్బులు చెల్లించాలి అని మోసాలకు గురి చేస్తుంటారని తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లో మీరు కొత్త వారు చేసే కాల్స్ కు సమాధానాలు చెప్పరాదని అన్నారు. నిమిషంలో మీ డబ్బులను ఖాజేయడానికి అనేక రకాలుగా మోసాలు చేస్తుంటారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటే గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్ కు ఎటువంటి సమాధానాలు ఇవ్వరాదని అన్నారు. ముఖ్యంగా ఫలాన బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం, ఓటీపి చెప్పాలని కాల్స్ చేస్తే వారికి ఓటిపి చెప్పరాదన్నారు. జిల్లాలో సైబర్ నేరాలను తగ్గించేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సైబర్ మోసాలబారిన పడుతున్న వారు ముఖ్యంగా ఎక్కువ చదువుకున్న వారే ఉంటున్నారని అన్నారు. ఇందులో సీనియర్ సిటిజెన్స్, రిటైర్డ్ ఉద్యోగులు ఉంటున్నారని అన్నారు. తక్కువ సమయంలో సులభంగా నగదు సంపాదించుకోవచ్చనే ఆలోచనలో ఉండి సైబర్ నేరాగాళ్ల బారిన పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు జిల్లా కేంద్రంలో 2 సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 25మంది ఫిర్యాదు వచ్చాయన్నారు. సుమారు కోటి 32లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్లు వివిధ రకాల వ్యక్తులను తమ ఉచ్చులోకి పడేశారని అన్నారు. ఇప్పటి వరకు రూ.45 లక్షలను ఫ్రీజ్ చేయడం జరిగిందన్నారు. అందులో రూ.32 లక్షలను కోర్టు ద్వారా ఇప్పించడం జరిగింది. మోసపోయిన వారు గంటలోపు 1930 నంబర్ కు కాల్ చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల వారి ఖాతాలను ఫ్రీజ్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

## సాగు చేస్తున్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకంపై ఉన్నదాతల అభిప్రాయం

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్**

**పెద్ద రైతులకు యువజన సన్నకారు రైతులు**






అక్షర విజేత, తాండూరు
రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూమి లకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని అన్నదాతల అభిప్రాయం వ్యక్తం చేశారు,

గురువారం తాండూరు పట్టణంలోని ఎల్లమ్మకన్య ఫీఏసీ ఎస్ కార్యాలయంలో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ చంద్రయ్య ఆధ్వర్యంలో రైతుల నుంచి అభిప్రాయ సేకరణ సలహాలు సూచనలు తెలుసుకున్నారు. మొత్తం 25 మంది రైతులు నుంచి అభిప్రాయాలను. సేకరించారు. గ్రామాలలో రైతులు కష్టపడి సాగు చేస్తున్న పంటలకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఓపెన్ ప్లాట్లు రీసార్ట్స్ వ్యవసాయ యువతరం భూములకు ఇవ్వద్దని సూచించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని సూచించారు. అదేవిధంగా 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా కింద పెట్టండి సాయం అందజేయాలని చిన్న అన్నగారు రైతులు కోరారు.
పెద్ద రైతులకు రైతు భరోసా ఇవ్వద్దని పెద్ద రైతులు ఆర్థికంగా ఉ ఉన్నవారని అభిప్రాయం వ్యక్తం చేశారు. చిన్న రైతులకు భరోసాతో పాటు సబ్సిడీ పరికరాలను కూడా అందజేయాలని కోరారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం, డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్**

రైతు భరోసా పథకం పై రైతులు సూచనలు సహాయం అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని. డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్ అన్నారు.
ఎల్మకన్నె పీఏసీ ఎస్ కార్యాలయంలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో రవి గౌడ్ పాల్గొని మాట్లడరు... చిన్న రైతు పెద్ద రైతు తేడా లేకుండా అందరి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి వ్యవసాయ శాఖ ఏడి రుద్ర మూర్తి, ఏఓ రజిత, పీఏసీ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సిద్దయ్య స్వామి, వడ్ల బిచ్చన్న, ఉదయ గౌడ్, పార్వతమ్మ, నాయకులు సంఘప్ప, రాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటేష్, చిమ్లు, శ్రీధర్ గౌడ్ ఉన్నారు.ౖంతు భరోసా పథకం పై రైతులు సూచనలు సహాయం అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని. డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్ అన్నారు.
ఎల్మకన్నె పీఏసీ ఎస్ కార్యాలయంలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో రవి గౌడ్ పాల్గొని మాట్లడరు... చిన్న రైతు పెద్ద రైతు తేడా లేకుండా అందరి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి వ్యవసాయ శాఖ ఏడి రుద్ర మూర్తి, ఏఓ రజిత, పీఏసీ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సిద్దయ్య స్వామి, వడ్ల బిచ్చన్న, ఉదయ గౌడ్, పార్వతమ్మ, నాయకులు సంఘప్ప, రాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటేష్, చిమ్లు,ౢామి, వడ్ల బిచ్చన్న, ఉదయ గౌడ్, పార్వతమ్మ, నాయకులు సంఘప్ప, రాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటేష్, చిమ్లు, శ్రీధర్ గౌడ్ ఉన్నారు.